thechurakalu@gmail.com
www.churakalu.com
editor@churakalu.com

RNI. No. TELTEL/2006/16536
Postal Regd. No. H/KAR/90/06-08

# చురకలు

Published From Karimnagar, Hyderabad, Adilabad, Warangal

| సంపుటి : 21 | సంచిక : 16 | కరీంనగర్ | బుధవారం | 1 ఏప్రిల్, 2026 | ఎడిటర్ : మొహ్మద్ ఇమ్రాన్| పేజీలు 12 + 8 జిల్లా అనుబంధం | వెల : 1.00 |

## జాతీయ పతాకానికి 105 వసంతాలు



1921 మార్చి 31... వెంకయ్య జాతీయ జెండా రూపొందించిన దినం

6



# జాడలేని గణపతి-డికే ఖాళీ.!



- అబూజమాడు చివరి దళం వచ్చింది
- నగదు, బంగారం తో సహా ఆయుధాలు అప్పగింత
- ఛత్తీస్గఢ్లో 25 మంది లొంగుబాటు
- తెలంగాణకు చేరుకున్న పదిమంది



(కట్టా నరేంద్రాచారి ,సీనియర్ జర్నలిస్ట్ )

కేంద్ర బీజేపీ సర్కార్...అమిత్షా నాయకత్వం లో సైనికులు నక్సలైట్ల పైతలపెట్టిన మార్చి 31న కగారు డేట్ లైన్ ఎండింగ్ సమయానికి గణపతి ఢిల్లీకి చేరుకుంటారని ఊహించారు.కానీ రాత్రి వరకు కూడా ఆయన చేరుకోలేదు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యతో మావోయిస్టు పార్టీ కుప్పకూలిపోయింది. సమ సమాజ స్థాపన ,సమానత్వం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనలో 50 ఏళ్ల కాలం పాటు కొనసాగించిన మావోయిస్టు పార్టీ విప్లవోద్యమం ఆచూకీ ఖగా ర్ దెబ్బకు కనుమరుగైంది .అగ్రనేత గణపతి జాడలేకపోయినప్పటికీ ఆ పార్టీకి చెందిన కీలక నాయకులంతా నేలకొరిగి పోగా ,మరి కొంతమంది ప్రభుత్వానికి లొంగిపోయారు .మధ్య భారతంలో విస్తరించిన మావోయిస్టు పార్టీకి కీలక నాయకుడుగా కొనసాగుతున్న గణపతి వయోభారంతో

మిగతా 5 లో



## నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

8మంది మహిళా భక్తులు మృత్యువాత

బీహార్లోని నలంద జిల్లాలో గల శీతల మాత ఆలయంలో మంగళవారం ఉదయం జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది భక్తులు దుర్మరణం చెందారు.

4



## మార్జిన్ కోసం..

చికెన్ దుకాణాదారుల ఆందోళన

నేటి నుంచి బంద్ పాటిసా-_మని ప్రకటన

3

## ట్యాంక్ బండ్ శివకు ముఖ్యమంత్రి అండ

రూ. 5 లక్షల ఆర్థిక సాయం, కుమారుడికి హోం గార్డు ఉద్యోగం!



- డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలనిఆదేశం
- స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్..
- మానవత్వానికి నిదర్శనమన్న శివ కుటుంబం

## ఇరాన్పై అమెరికా దాడులు





ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి

## సీఐడీ నోటీసులు

4వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

2

# పగలు భగభగ.. సాయంత్రం వాన

తెలంగాణలో ఒక్కసారిగా మారిన వాతావరణం



- పలుచోట్ల వర్షం కురిసే అవకాశం ఉందని సూచన
- పలు జిల్లాల్లో అకాల వర్షాలు.. 41.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత
- రాబోయే 4 రోజులు ఇదే పరిస్థితి..
- ఈదురు గాలులతో వడగళ్ల వాన

2

# అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

- కేరళ ప్రచారం కోసం 30నే అసెంబ్లీ వాయిదా
- కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత హరీష్ రావు

3





- దీనిపై మాట్లాడితే దుష్ప్రచారమా?
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

3

## ఇప్పపూవు సారాకు వేల ఏళ్ల చరిత్ర



ఇద్దరు బిడ్డలను చంపి

## ఆత్మహత్య

కూకట్పల్లిలో దారుణ ఘటన

2

కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధి కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో ఓ మహిళ తన ఇద్దరు కుమారులను చంపి, తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

# పసుపు రైతుకు భరోసా

తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం మార్కెట్యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

2

పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మిగతా 5 లో

## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

తక్షణమే సమస్య పరిష్కరించండి కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ



2



# ట్యాంక్ బండ్ శివకు సీఎం అండ

## రూ. 5 లక్షల ఆర్థిక సాయం, కుమారుడికి హోం గార్డు ఉద్యోగం!

**హైదరాబాద్, మార్చి 31:** హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బండ్) వద్ద ఆపదలో ఉన్న వందలాది మంది ప్రాణాలను కాపాడిన సాహసి 'ట్యాంక్ బండ్ శివ'పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. ఎందరికో పునర్జన్మ ప్రసాదించిన శివ.. ప్రస్తుతం ఉపాధి లేక పేదరికంలో మగ్గుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి, మంగళవారం ఆయనను పిలిపించి ప్రభుత్వం తరపున భారీ సాయాన్ని అందజేశారు. శివ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో పాటు, ఆయన కుమారుడు వేణుమాధవ్‌కు హోం గార్డుగా నియామక పత్రాన్ని సీఎం స్వయంగా అందజేశారు. శివ దీన స్థితిని గమనించిన సీఎం రేవంత్ రెడ్డి, కేవలం ఆర్థిక సాయంతోనే సరిపెట్టకుండా ఆయనకు శాశ్వత నివాసం కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా శివ కుటుంబానికి తక్షణమే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, తన జీవనోపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని శివ కోరగా, సీఎం సానుకూలంగా స్పందించి ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీఎం చేతుల మీదుగా ఈ భారీ సాయం అందుకోవడం పట్ల ట్యాంక్ బండ్ శివ, ఆయన కుటుంబ సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న తమను గుర్తించి అండగా నిలిచిన సీఎంకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రాణాలు కాపాడే సాహసానికి ప్రభుత్వం ఇచ్చిన ఈ గుర్తింపు పట్ల నగర ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పసుపు రైతులకు భరోసా

## మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



**హైదరాబాద్, మార్చి 31:** పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...ఈ మేరకు పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 – 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

# కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

## 4వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి 31:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు పంపింది. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర దగ్గర జరిగిన గొడవలో కరీంనగర్ కమిషనర్?పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును సీఐడీకి అప్పగించడంతో ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్ నగరంలో ఉన్న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కేసు నంబర్ 30/2026 నమోదైంది. సమ్మక్క సారక్క జాతర సమయంలో రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారనేది కౌశిక్ రెడ్డిపై ఉన్న ఆరోపణ. ప్రజలకు అసౌకర్యం కలిగించారని, పోలీసుల విధులకు అడ్డంకి కలిగించారని, పోలీస్ అధికారులపై అవమానకర వ్యాఖ్యలు చేశాడని కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినట్లు కేసు నమోదైంది. ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏప్రిల్ 4న ఉదయం 11:30కు విచారణకు హాజరు కావాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసుల్లో స్పష్టం చేశారు. గుర్తింపు పత్రాలు, సంబంధిత డాక్యుమెంట్లు తీసుకురావాలని.. విచారణకు సహకరించాల్సిందిగా కోరారు. సాక్ష్యాలను చెడగొట్టవద్దని హెచ్చరించారు. నోటీసును పట్టించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఇద్దరు బిడ్డలను చంపి ఆత్మహత్య

**హైదరాబాద్, మార్చి 31:** కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో ఓ మహిళ తన ఇద్దరు కుమారులను చంపేసింది. ఆ తరువాత తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ మహిళ తన ఇద్దరు పిల్లలు కార్తీక్ (12), కౌశిక్ (10) లతో కలిసి రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటోంది. కుటుంబ తగాదాల కారణంగా భర్త ప్రవీణ్ దూరంగా ఉంటున్నాడు. అయితే, ఇటీవలే అతను రెండో వివాహం చేసుకున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహిళ.. తన ఇద్దరు కొడుకులను చంపేసింది. ఆ తరువాత తాను కూడా ఆత్మహత్య చేసుకుంది. దీనిని గమనించిన స్థానికులు.. కూకట్‌పల్లి పీఎస్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తల్లి ఇంతటి దారుణానికి పాల్పడటానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నారు.

# మూసీపై ఆన్‌లైన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ

మొదటి పేజీ తరువాయి

డిప్యూటీ సీఎం తెలిపారు. మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి మూసీ ఫేస్ 1, ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర గీ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.



# పగలు భగభగ.. సాయంత్రం వాన



- ఒక్కసారిగా మారిన వాతావరణం
- పలుచోట్ల వర్షం కురిసే అవకాశం
- పలు జిల్లాల్లో అకాల వర్షాలు.. 41.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత
- రాబోయే 4 రోజులు ఇదే పరిస్థితి..
- ఈదురు గాలులతో వడగళ్ల వాన

**హైదరాబాద్, మార్చి 31:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పగటిపూట ఎండలు మండిపోతుండగా, సాయంత్రం వేళ అకస్మాత్తుగా మేఘాలు కమ్ముకొని వర్షాలు కురుస్తున్నాయి. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం భిన్నంగా కనిపిస్తోంది. సోమవారం రాష్ట్రంలోని దాదాపు 30 జిల్లాల్లో 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జగిత్యాల జిల్లా ఆరుట్లలో అత్యధికంగా 41.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, నల్లగొండ, నిజామాబాద్ జిల్లాల్లోనూ ఎండ తీవ్రత అధికంగా ఉంది. ఎండల నేపథ్యంలో వాతావరణ శాఖ ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనూ వాతావరణం గందరగోళంగా ఉంది. ఇబ్రహీంపట్నం, బీఎన్ రెడ్డి నగర్, వనస్థలిపురం, ఎల్బీనగర్, ఉప్పల్, నాగోల్ వంటి ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మార్చి 31 ఉదయం నుంచే కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, కరీంనగర్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఆకాశం మేఘావృతమై ఉండటంతో పగటిపూట కూడా చీకట్లు అలుముకున్నాయి. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, కొన్ని చోట్ల వడగళ్ల వాన పడే ప్రమాదం ఉందని అధికారులు అప్రమత్తం చేశారు.

## అన్నదాతల ఆందోళన

ఈ అకాల వర్షాలు రైతులను నిలువునా ముంచేస్తున్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న మామిడి పంట ఈదురు గాలుల వల్ల నేలపాలవుతుండటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇప్పటికే పలుచోట్ల తోటలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. రాబోయే నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో ఇదే విధమైన భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు మరియు రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

## తక్షణమే సమస్య పరిష్కరించండి

## కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ



**హైదరాబాద్, మార్చి 31:** హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరిక్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవలం 20శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత గీర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం గీర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా

# శ్రీశైలంలో అక్రమ విద్యుత్ ఉత్పత్తి



- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఏపీ ప్రభుత్వం..
- నీటి కష్టాలు వచ్చే ప్రమాదంపై హెచ్చరిక..
- మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 31:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుండి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనివల్ల వేసవిలో తాగునీటి కటకట గీర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి చేయవద్దని నిబంధనలు ఉన్నాయని.. నిబంధనలకు విరుద్ధంగా పరీక్షలు చేయవద్దని ఉత్తర్వులు ఉన్నాయని గుర్తు చేశారు. తాగునీటి అవసరాల కోసం మాత్రమే ప్రాజెక్టు నీటిని వినియోగించాలని గతంలోనే స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు.

## కోర్టు తీర్పులను బేఖాతరు చేస్తున్నారు

తెలంగాణ హైకోర్టులో గతంలో దాఖలైన పిటిషన్ పైన జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా విద్యుత్ ఉత్పత్తికి వ్యతిరేకంగా ఉందని జూపల్లి వివరించారు. దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన అవసరం గీపీకి గీముందని ప్రశ్నించారు. ధర్నా చేస్తామని హెచ్చరించడంతోనే గీపీ ప్రభుత్వం పంపింగ్‌ను నిలిపివేసిందని వెల్లడించారు. పాలమూరు రైతాంగానికి.. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## రాష్ట్ర హక్కులను కాపాడుతాం

నీటి పంపకాల అంశం ప్రస్తుతం కోర్టులో పెండింగ్‌లో ఉందని.. 69 శాతం తెలంగాణకు.. 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను ప్రభుత్వం ఖచ్చితంగా కాపాడుతుందని స్పష్టం చేశారు. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. మంత్రి వ్యాఖ్యలతో తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్!

- ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో జీహెచ్‌ఎంసీ కఠిన చర్య..
- 2017 నుండి సుమారు 83 లక్షల రూపాయల బకాయిలు..

**హైదరాబాద్, మార్చి 31:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి.. దివంగత జయలలితకు చెందిన హైదరాబాద్ నివాసాన్ని అధికారులు సీజ్ చేశారు. ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో జీహెచ్‌ఎంసీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఈ భవనానికి సంబంధించిన పన్ను బకాయిలపై అధికారులు ఫిబ్రవరిలోనే నోటీసులు జారీ చేశారు. జయలలిత వారసుల నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో సోమవారం ఈ ఇంటిని సీజ్ చేశారు. 2017 నుండి ఈ ఇంటికి సంబంధించి సుమారు 83 లక్షల రూపాయల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నట్లు సమాచారం.

## భారీగా పేరుకుపోయిన బకాయిలు

మార్చి 31 వరకు ప్రభుత్వం కల్పించిన వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్) రాయితీ పోను.. మొత్తం 82,91,822 రూపాయలు చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. జీహెచ్‌ఎంసీ గీఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది శ్రీనగర్ కాలనీలోని ఈ భవనాన్ని స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ భవనంలో ప్రైవేట్ కార్యాలయం నిర్వహించేవారని అధికారులు పేర్కొన్నారు. గడువు ముగిసినా స్పందించకపోవడంతోనే ఈ చర్యలు చేపట్టాల్సి వచ్చిందని వివరించారు.

## నివాస భవనంగా మార్చాలని విన్నపం

ఈ భవనాన్ని 2017 నుండి నివాస అవసరాలకే వాడుతున్నామని.. కాబట్టి దీనిని రెసిడెన్షియల్ విభాగం కిందకు మార్చాలని జయలలిత మేనల్లుడు దీపక్



జయకుమార్ గతంలో అధికారులను కోరారు. అయినప్పటికీ పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు సీజ్ చేశారు. నిబంధనల ప్రకారం బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే సీజ్ తొలగిస్తామని స్పష్టం చేశారు. నగరంలో పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు.



# అసెంబ్లీ సమయాన్ని వృథా చేసిన ప్రభుత్వం!

## కేరళ ప్రచారం కోసమే సభ వాయిదా..

## బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత హరీశ్ రావు..

### కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలను ఖండించిన మాజీ మంత్రి

**హైదరాబాద్, మార్చి 31 :** ప్రజా సమస్యలు చర్చకు రాకుండా ప్రభుత్వం అసెంబ్లీ సమయాన్ని వృథా చేసిందని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేరళ ఎన్నికల ప్రచారం కోసం సభను 30వ తేదీనే వాయిదా వేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నారని ఒకరోజు.. కేరళ నుండి వస్తున్నారని మరోరోజు గంటల కొద్దీ కాలయాపన చేశారని మండిపడ్డారు. విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇచ్చే పేరుతో కూడా విలువైన సమయాన్ని పాడు చేశారని ధ్వజమెత్తారు. సభలో ముఖ్యమంత్రి వాడుతున్న భాష అనాగరికమని.. తలలు తీస్తామన్న సభ్యులపై చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు సరికావని హరీశ్ రావు ఖండించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రమే అన్ని అనుమతులు ఇచ్చిందని.. గడ్కరీ వంటి ప్రముఖులు దీనిని తెలంగాణకు వరప్రదాయినిగా కొనియాడారని గుర్తు చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో కూడా కాళేశ్వరం వల్ల సాగు భూమి పెరిగిందని అర్ కరించారని తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం అసెంబ్లీలో ఇదే విషయాన్ని నివేదికలో పేర్కొన్నారని వివరించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రాజెక్టుపై బురద జల్లుతున్నారని ఆయన విమర్శించారు. కేవలం 50 కోట్ల రూపాయలు కేటాయిస్తే మరో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని.. దీనిపై గత రెండేళ్లలో 20 లేఖలు రాసినా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించడం లేదని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ఉన్న కోపాన్ని రైతులపై చూపవద్దని హితవు పలికారు. సీఆర్ పాటిల్ క్షేత్రస్థాయిలో రైతులను అడిగితే నీళ్లు ఎలా వచ్చాయో తెలుస్తుందని సూచించారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కే ప్రయత్నం చేసినా.. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని డిమాండ్ చేశారు.

# బెంగుళూరులో యువ టెక్కీ దంపతుల ఆత్మహత్య

### యువకుడిది సిద్దిపేటగా గుర్తింపు.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు





**బెంగళూరు, మార్చి 31:** బెంగళూరులో విషాదం జరిగింది. తెలంగాణ సిద్దిపేటకు చెందిన యువ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ముందుగా భర్త గదిలో ఆత్మహత్య చేసుకోగా, ఇది తెలిసిన భార్య వెంటనే బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని సిద్దిపేట ప్రాంతానికి చెందిన భానుచందర్ రెడ్డి (32), అతడి భార్య బీబీ షాజియా సిరాజ్ (31) ఇద్దరూ కలిసి బెంగళూరులోని కోతనూర్ ఏరియాలోని ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. వీరిద్దరూ వృత్తిపరంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే. వీరి పెళ్ళై తొమ్మిది సంవత్సరాలు అవుతోంది. మొదట ఇద్దరూ లివ్ ఇన్ రిలేషన్‌లో ఉండి, ఆ తర్వాత కొంతకాలానికి పెళ్లి చేసుకున్నారు. అయితే, పెళ్ళైనప్పటి నుంచి వీరిద్దరి మధ్యా విబేధాలు తలెత్తాయి. దీంతో తరచూ గొడవపడేవారు. ఈ క్రమంలో సోమవారం భానుచందర్ రెడ్డి తన గదిలోపల తలుపు పెట్టుకుని, ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య సాజియా సిరాజ్ ఎంత పిలిచినా లోపలి నుంచి స్పందన రాలేదు. దీంతో ఆమె సెక్యూరిటీతోపాటు చుట్టుపక్కల వాళ్లను పిలిచింది. వారు వచ్చి తలుపు బద్దలుకొట్టి చూసేసరికి భానుచందర్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది చూసి దిగ్భ్రాంతికి గురైన భార్య సాజియా వెంటనే అదే అపార్ట్‌మెంట్ 17వ అంతస్థు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె అక్కడికక్కడే మరణించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాల్ని స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు జరుపుతున్నారు. వీరి మృతికి వైవాహిక కలహాలతోపాటు భాను చందర్ రెడ్డి అనారోగ్యం కూడా ఒక కారణం అయ్యుండొచ్చని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. పూర్తి విచారణ అనంతరం అసలు విషయాలు తెలిసే అవకాశం ఉంది. అధిక ఒత్తిడి, అనారోగ్యం, మానసిక సమస్యలు తదితర కారణాలేమైనా అయ్యుండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. పోస్ట్‌మార్టం నివేదిక వస్తే తప్ప ఈ దంపతుల ఆత్మహత్యకు గల కారణాలు తెలియదని పోలీసులు వివరించారు. మరోవైపు మృతుల తల్లిదండ్రులు ఇప్పటికే బెంగళూరు చేరుకున్నారు. వీరి మృతితో ఇరు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# పీఆర్సీ, డీఏ విడుదల చేయకపోతే టెన్త్ స్పాట్ బహిష్కరిస్తాం

**నల్లగొండ, మార్చి 31:** రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ, డీఏ విడుదల చేయకపోతే పదో తరగతి స్పాట్ బహిష్కరిస్తామని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. నల్లగొండతో పాటు పలు ప్రాంతాలోని పాఠశాలలో ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ సన్మానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంగళవారం రాత్రి వరకు పీఆర్సీ, డీఏ, ఉపాధ్యాయులకు, పెన్షనర్స్‌కు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కుల గణన చేసిన సర్వే రెమ్యూనరేషన్స్ సహితం ఇంతవరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేటికి అమలు చేయకపోవడంతో తీవ్ర మనోవేదనలో ఉన్నారన్నారు.

# ఇప్ప సారాకు వేల ఏళ్ల చరిత్ర

- నాపై దుష్ప్రచారం ఎందుకు?
- కల్తీ సారా వద్దంటే బద్నాం చేస్తారా అని ఎమ్మెల్యే ఆగ్రహం..
- సినీ తారలు ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలి..
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 31 :** తాను ఇప్పపూవు సారా గురించి మాట్లాడితే కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. కల్తీ సారా తాగవద్దని సూచిస్తే తనను బద్నాం చేయడం ఏమిటని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు వ్యక్తిగత గోప్యత అనేది లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీలు మద్యం తయారు చేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే ఒప్పా? అని ప్రశ్నించారు. ఇప్ప సారాకు మూడు వేల ఏళ్ల నాటి శతాబ్దాల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

### ఆరోగ్యానికి మేలు చేస్తుంది

ఇప్ప సారాను అసలైన 'ఇండియన్ లిక్కర్' అని అనిరుధ్ రెడ్డి అభివర్ణించారు. ఈ రకమైన సారా తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని.. గతంలో దీనిని తాగిన వారు 110 ఏళ్ల వరకు ఆరోగ్యంగా బతికారని వివరించారు. తన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఆయన మండిపడ్డారు. కల్తీ మద్యానికి దూరంగా ఉండాలన్నదే తన ఉద్దేశమని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన ఇప్ప సారాకు ఉన్న గొప్పతనాన్ని విస్మరించి తనను తప్పుగా చిత్రీకరించడం సరికాదని హితవు పలికారు.

### సినీ తారలకు డ్రగ్ టెస్ట్ సవాల్

ఈ సందర్భంగా సినీ తారలపై అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను స్వచ్ఛందంగా డ్రగ్ టెస్ట్ చేయించుకున్నానని.. అలాగే సినీ నటులు కూడా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వారిపైనే ఎక్కువగా డ్రగ్స్ ఆరోపణలు వస్తున్నాయని గుర్తు చేశారు. రాజకీయ నాయకులపై ఇలాంటి పుకార్లు తక్కువేనన్నారు. నటులు ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలని.. ఫలితం నెగెటివ్ వస్తేనే షూటింగ్‌లలో పాల్గొనేందుకు అనుమతించాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ బారిన పడిన వారు చిత్ర పరిశ్రమలోనే ఎక్కువగా ఉన్నారని ప్రజలు భావిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్యం.. ధూమపానం వంటి వాటికి దూరంగా ఉంటారని.. తాము కూడా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

# కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

- ఏప్రిల్ 4వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశం!
- పోలీసు అధికారులపై అనుచిత వ్యాఖ్యల కేసులో సీఐడీ నోటీసులు..
- సాక్ష్యాలను తారుమారు చేయవద్దని అధికారుల హెచ్చరిక..

**హైదరాబాద్, మార్చి 31 :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర వద్ద జరిగిన గొడవలో కరీంనగర్ పోలీస్ కమిషనర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తును ప్రభుత్వం సీఐడీకి అప్పగించడంతో.. ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు ఆదేశించారు. హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు ఆధారంగా ఈ నోటీసులు ఇచ్చారు.

### పోలీసుల విధులకు ఆటంకం

సమ్మక్క సారక్క జాతర సమయంలో రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కలిగించారని కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ప్రజలకు అసౌకర్యం కలిగించడమే కాకుండా.. విధుల్లో ఉన్న పోలీసులను అడ్డుకున్నారని కేసులో పేర్కొన్నారు. ఉన్నత స్థాయి పోలీస్ అధికారులను అవమానించేలా వ్యాఖ్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించారని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అప్పట్లో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అయ్యాయి.

### సహకరించకపోతే కఠిన చర్యలు

వచ్చే నెల 4వ తేదీ ఉదయం 11:30 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. వచ్చేటప్పుడు తన గుర్తింపు పత్రాలు.. ఈ కేసుకు సంబంధించిన ఇతర పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. దర్యాప్తుకు పూర్తిగా సహకరించాలని.. సాక్ష్యాలను చెడగొట్టే ప్రయత్నం చేయవద్దని



హెచ్చరించారు. ఒకవేళ నోటీసులను పట్టించుకోకుండా విచారణకు గైర్హాజరైతే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐడీ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# చికెన్ షాపుల బంద్.. మార్జిన్ పోరు!

- కిలోకు 30 రూపాయల లాభం కావాలని డిమాండ్..
- నేటి నుండి నిరవధిక సమ్మెకు పిలుపు..
- చికెన్ దుకాణ యజమానుల సంఘం



**హైదరాబాద్, మార్చి 31 :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి చికెన్ దుకాణాలు మూతపడనున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు తమకు ఇచ్చే మార్జిన్లను పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాపుల యజమానుల సంఘం హెచ్చరించింది. గతంతో పోలిస్తే ప్రస్తుతం ఇస్తున్న లాభం చాలా తక్కువగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఇరవై ఏళ్లుగా కిలోకు 26 రూపాయల మార్జిన్ ఇచ్చేవారని.. కానీ ఇటీవల దానిని 16 రూపాయలకు తగ్గించారని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలతో దుకాణాలు నిర్వహించడం అసాధ్యంగా మారిందని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కిలో చికెన్ పై కనీసం 30 రూపాయల మార్జిన్ ఇవ్వాలని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. పెరిగిన అద్దెలు.. కరెంటు బిల్లులు.. పనివారి జీతాల దృష్ట్యా పాత మార్జిన్లతో బతకలేమని స్పష్టం చేశారు. మార్జిన్ పెంపుపై పౌల్ట్రీ యాజమాన్యాల నుండి స్పష్టమైన హామీ వచ్చే వరకు తమ నిరసన ఆగదని ప్రకటించారు.

### వినియోగదారులకు ఇబ్బందులు

దుకాణదారుల ఆకస్మిక బంద్ నిర్ణయంతో సామాన్య ప్రజలకు చికెన్ దొరకని పరిస్థితి ఏర్పడింది. తక్కువ మార్జిన్ వల్ల తమ జీవనోపాధి సవాల్‌గా మారిందని.. అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వ్యాపారులు చెబుతున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని.. ప్రభుత్వం కూడా ఇందులో జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# ప్రజా పాలన ప్రగతిపై సీఎస్ సమీక్ష!

**హైదరాబాద్, మార్చి 31 :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు పురోగతిపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణరావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏప్రిల్ 2 నుండి గ్రామ సభలు.. వార్డ్ సభలను ఇప్పటికే జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఖచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పారదర్శకంగా.. క్రమబద్ధంగా ఈ సమావేశాలు జరగాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన అమలు.. ప్రజల భాగస్వామ్యం.. విభాగాల సమన్వయం ఈ కార్యక్రమ విజయానికి కీలకమని స్పష్టం చేశారు.

### పథకాలపై విస్తృత అవగాహన

ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలు.. సంక్షేమ కార్యక్రమాలు.. బడ్జెట్‌లో ప్రకటించిన కొత్త పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. ఈ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలు సేకరించి.. పథకాల ప్రభావాన్ని అంచనా వేసి మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్లానింగ్ శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ గ్రామ సభల నిర్వహణకు అనుసరించాల్సిన కార్యాచరణపై అధికారులకు వివరణ ఇచ్చారు.

### ఆరోగ్య వారోత్సవాలు.. పన్ను వసూళ్లపై గుర్తింపు

మున్సిపల్ శాఖ కార్యదర్శి టీ.కే. శ్రీదేవి మాట్లాడుతూ.. వార్డ్ సభలలో వంద శాతం పన్ను వసూలు సాధించిన సిబ్బందిని సత్కరించాలని సూచించారు. హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జోంగ్తు.. ఏప్రిల్ 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ



విభాగాల ఉన్నతాధికారులు పాల్గొని ప్రగతి నివేదికలను సమర్పించారు.



సంపాదకీయం

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే!

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్ల పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్‌లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్ధతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷-రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శానసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

# ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు

- ఆయుధ నిల్వల డిపోపై దాడి



**టెహ్రాన్, మార్చి 31:** ఇరాన్ అణు కేంద్రక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా భీకర దాడులు చేసింది. ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై బంకర్ బస్టర్లతో విరుచుకుపడింది. రెండు వేల పౌండ్ల బంకర్ బస్టర్లతో దాడులు చేయడంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. ఈ దాడికి సంబంధించిన వీడియోను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో పంచుకున్నారు. అయితే దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణా ఇవ్వలేదు. ఇస్ఫహాన్‌లో ఇరాన్ ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు చేసినట్టు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' వెల్లడించింది. ఇస్ఫహాన్‌పై వరుస దాడులు జరగడంతో ఆ ప్రాంతంలో భారీగా మంటలు చెలరేగుతున్నట్టు పేర్కొంది. అయితే ఈ దాడులపై ఇరాన్ ఇప్పటివరకు స్పందించలేదు. కాగా, ఇస్ఫహాన్‌లోని ఓ భూగర్భ కేంద్రంలో సుమారు 540 కిలోల యురేనియం నిల్వలను ఇరాన్ దాచినట్టు వార్తలు వస్తున్నాయి. ఆ యురేనియం నిల్వల లక్ష్యంగానే తాజా దాడులు జరిగినట్టు సమాచారం. కాగా, తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌పై భారీగా దాడులు చేస్తామని ఇప్పటికే ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. మరోవైపు అమెరికాతో ఒప్పందానికి అంగ్సకరించేది లేదని ఇరాన్‌కు చెందిన పలువురు కీలక నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికా దాడులకు దిగినట్టు తెలుస్తోంది.

# బెంగాలీలను బీజేపీ అవమానం చేస్తోంది

- నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి
- సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం



**కోల్‌కతా, మార్చి 31:** భారతీయ జనతా పార్టీపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు బిహార్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను బీజేపీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని ఆరోపించారు. 'బిహార్‌లో చేసినట్టుగానే రైల్వేలను ఉపయోగించుకుని బయట ప్రాంతాల నుంచి ఓటర్లను రప్పించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది' అని అన్నారు. భారత ఎన్నికల కమిషన్‌పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ చెప్పినట్టు ఈసీఐ నడుచుకుంటోందని, బీజేపీ-ఈసీ కలిసి ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను ఊడలాక్కుంటాయని ఆరోపించారు. ఓటర్ల లిస్టులో కొందరిని టా÷-గ్గ÷ట్ చేసి తొలగించడం, మరికొందరిని జాబితాలో చేర్చడం జరుగుతోందన్నారు. తప్పుడు ఫారం-6 అప్లికేషన్లతో బీహార్ ఓటర్ల జాబితాలో చేరేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ కార్యకర్తలు పట్టుబడినట్టు చెప్పారు. ఇది కేవలం ఓటర్ల హైజాకింగ్ కిందకే వస్తుందన్నారు. చట్టబద్ధత కలిగిన 60 లక్షల అప్లికేషన్లు ఇప్పటికే పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. బల్క్ ఎంట్రీలను మాత్రం ఫాస్ట్ ట్రాక్ చేస్తున్నారని అన్నారు. ఇదెంతమాత్రం రొటీన్ పక్రియ కాదని, స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో మాంసాహారంపై నిషేధం విధిస్తుందని, దొడ్డిదారిన ఎన్ఆర్‌సీ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సాంస్కృతిక ఆంక్షలు, వివాదాస్పద విధానాలు అవలంబిస్తోందని అన్నారు.

# అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

- 31 హామీలతో బిజెపి మేనిఫెస్టో విడుదల



గౌహతి, మార్చి 31: త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మంగళవారం బిజెపి సంకల్ప పాత్ర పేరుతో 31 హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ హామీల్లో కీలకంగా ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి), మహిళలకు అరుణోదరు పథకం కింద నెలకు మూడువేల రూపాయల్ని నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయడం వంటివి ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. 'అస్సాంని ప్రకాశవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాల మాదిరిగానే అస్సాంలో కూడా యుసిసిని అమలు చేయడమే బిజెపి అజెండా అన్నారు. అలాగే లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు. యుసిసిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల పరిధిలోకి వచ్చే ప్రాంతాల నుంచి మినహాయిస్తామని, గిరిజన వర్గాల్లో దీని అమలు చేయమని ఆయన అన్నారు. రద రహిత అస్సాంను మార్చేందుకు రాబోయే రెండేళ్లలో 18 వేల కోట్లను ఖర్చు చేస్తాం. లక్షపతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు 25 వేల రూపాయలు అందిస్తాం. వచ్చే ఐదేళ్లలో రెండు లక్షల జాబ్‌లు ఇస్తాం. ఒక జిల్లా, ఒక కళాశాల, ఒక విశ్వవిద్యాలయం, ఒక ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తాం. అరుణోదరు పథకం కింద ఇస్తున్న రూ. 1250లను పెంచి మహిళలకు 3,000లు అందించడానికి ప్రయత్నిస్తాం అని హిమంతబిశ్వ శర్మ అన్నారు. మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో సిఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సర్బానంద సోనోవాల్, ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు దిలీప్ సైకియా హాజరయ్యారు.

# నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

## 8మంది మహిళా భక్తులు మృత్యువాత

**పాట్నా, మార్చి 31:** బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం. ఈ ఘటనలో మరో 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు మంగళవారం నాడు ఈ గుడికి వస్తుంటారు. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో మహిళలు స్పృహ తప్పిపోడిపోయిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. బాగా రద్దీగా ఉ ండడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బందిగా మారింది. గాయపడిన వారికి స్థానికులు సపర్యలు చేస్తున్నారు. చేతులతో ఎత్తుకుని అంబులెన్స్‌ల వద్దకు తీసుకెళ్తున్నారు.

# కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

## ఎల్డీఎఫ్‌తో బీజేపీ కుమ్మక్కు
## అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు
## మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత



**తిరువనంతపురం, మార్చి 31:** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

# జాడలేని గణపతి-డికే ఖాళీ.!



మొదటి పేజీ తరువాయి..

ఇబ్బంది పడుతున్నారు .75 ఏళ్లు నిండిన ఆయన ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉన్నారని ఈ పరిస్థితుల్లో గణపతి అజ్ఞాత వాసంలో ఉన్నప్పటికీ పెద్దగా ప్రమాదం ఏమీ లేదని ప్రభుత్వాలు గుర్తించాయి .అయినప్పటికీ గణపతి కోసం వేట కొన సాగుతూనే ఉన్నది .పోలీటీ బ్యూరోలో ఝార్ఖండ్ కు చెందిన మేస్త్రి బిశ్రా, వరంగల్ కు చెందిన సాగర్ అలియాస్ విశ్వనాథ్ సహా పదమంది అజ్ఞాతంలో ఉన్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయి అందులో మార్చి 31న 25 మందికి పైగా పునరావాస కార్యక్రమం పిలుపు కింద లొంగిపోయారు .వారి వెంట పార్టీకి సంబంధించిన 7 కిలోల బంగారం రెండున్నర కోట్ల నగదు సైతం ప్రభుత్వానికి అప్పగిస్తూ ఆయుధాలతో సహా లొంగిపోయారు .సాయుధ పోరాటం కొనసాగించాలా వద్దా? అనే అంశంపై పార్టీలో కొనసాగుతున్న తర్జనభర్జన చివరికి ఆయుధాలు దించే స్థాయికి చేరు కున్నది .పదేళ్ల క్రితం నుండి మొదలైన సైదాంతిక సంఘర్షణ సమయంలో కేంద్ర ప్రభుత్వం సైనిక దాడి తీవ్రతరం చేయడంతో వేలాదిగా నక్సలైట్లు అమరుల య్యారు .మరోవైపు సైనిక దాడులతో ఉక్కి రిబిక్కిరై పెద్ద సంఖ్యలో లొంగిపోయారు .కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి అటు మహారాష్ట్ర ఇటు చత్తీస్గడ్ ,ఒరిస్సా రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో రావడం వల్ల ఆపరే షన్ను తీవ్రతరం చేయగలిగింది .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన కగార్ ఫలితంగా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సెక్రెటరీ నంబర్ల కేశవరావును గుండె కోటై ఆపరేషన్ ద్వారా మట్టు పెట్టారు .అయితే నంబర్ల కేశవరావుతో పాటు మరణించిన వారి మృతదేహాలను సైతం ఇవ్వకుండా చత్తీస్గఢ్లోని సామూహిక ఖననం చేపట్టి ప్రభుత్వాలు మావోయిస్టు లను ,మావోయిస్టు కుటుంబాలను వణుకు పుట్టించేలా భయభ్రాంతులను గురి చేశారు .దీంతో చాలామంది లొంగుబాటు దారికి చేరుకున్నారు .ఓవైపు 2013 నుంచి దేశవ్యాప్తంగా మావోయిస్టు ప్రాబల్యం కలిగిన రాష్ట్రాల్లో రిక్రూట్మెంట్ నిలిచిపో వడం ,ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కత్తి కట్టి కగార్ ఆప రేషన్లు తీవ్రతను చేయడం గడిచిన 16 నెలల కాలంలో 1000 మందికి పైగా మావో యిస్టులను కాల్చి చంపి ప్రభుత్వం పై చేయి చాటుకు న్నది .మరోవైపు లొంగుబాట్లపై కూడా పిలుపునివ్వడంతో తెలంగాణ ప్రాంతానికి చెందిన అగ్రనాయకత్వం ఈ రాష్ట్రానికి చేరుకొని లీగల్ కావడానికి



ప్రయత్నంలో భాగంగా పెద్ద సంఖ్యలో లొంగిపోయారు .అంతకుముందు మహా రాష్ట్రలో మావోయిస్టు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల కోటేశ్వరరావు సోదరు డైన వేణుగోపాల్ .ఛత్తీస్గఢ్లో రూపేష్ అలియాస్ ఆశన్న బృందం దారి చూపిన మార్గంలో వందల సంఖ్యలోనే మావోయి స్టులు లొంగిపోయారు .దీంతో ఒకనాడు అబూజ్మాడు అంటే అన్నల కోటగా పేరు ఉన్న ఛత్తీస్గడ్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులోని దండకారణ్యం విస్త రించిన జిల్లాలన్నీ ఒక్కొక్కటిగా ఖాళీ అయ్యాయి .ప్రభుత్వం ఖగార్ ఆపరేషన్ తలపెట్టి డిఆర్జి బలగాలను ఇండో టిబెటన్ బలగాలను సిఆర్పిఎఫ్ సహాయ రాష్ట్రాల పోలీసులను స్పెషల్ పోలీసులను అనేక ఆపరేషన్లలో ప్రయోగించడంతో ఆబూజి మాడు విస్తరించిన జిల్లాల నుండి 2600 మంది మావోయిస్టులు లొంగిపోయారు .వేయి మందిని పోలీసులు కాల్చి చంపారు .ఇలా పోలీసులు బస్తర్ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు .ఇక ఇప్పుడు ఏకంగా మావోయిస్టు రహిత బస్తరుగా మారిపో యింది .మావోయిస్టు రహిత అబూజమా డుగా నిలిచిపోయింది .మావోయిస్టు రహిత నేషనల్ పార్క్ గా తయారైంది. మార్చి 31 న పెద్దఎత్తున ఆయుధాలు డబ్బు బంగారం తెచ్చి పెట్టి పోలీసుల ముందు ఉంచారు.ఈ ఏడాది లో జరిగిన అనేక సంఘటనలలో ఇంత పెద్ద మొత్తంలో బంగారం,నగతు లభించలేదు



# హద్దులు దాటని హాస్యం.. సమాజానికి ఆరోగ్యం

## నవ్వుల గాలం.. అప్రమత్తతకు పాఠం: ఏప్రిల్ ఫూల్ ప్రత్యేక కథనం




మానవ పరిణామ క్రమంలో హాస్యం, వినోదం అనేవి కేవలం ఉల్లాసానికే కాక, సామాజిక సంబంధాలను దృఢపరిచే సాధనాలుగా కూడా పనిచేశాయి. ఈ నేప థ్యంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఏటా ఏప్రిల్ 1వ తేదీన జరుపుకునే 'ఏప్రిల్ ఫూల్ డే' ఒక ప్రత్యేక సంస్కృతిగా రూపుదిద్దుకుంది. ఇది కేవలం ఒక రోజులో ముగిసి పోయే వేడుక కాదు; దీని వెనుక శతాబ్దాల చరిత్ర, భౌగోళిక మార్పులు, సామాజిక-మానసిక విశ్లేషణలు అంతర్లీనంగా ఉన్నాయి. పత్రికా దృక్పథంతో విశ్లేషిస్తే, ఏప్రిల్ ఫూల్ అనేది సమాజంలోని హాస్య చైతన్యాన్ని నిశితంగా పరిశీలించే ఒక సందర్భం. సమాచార వ్యవ స్థలపై ప్రజలకున్న అపరిమితమైన విశ్వాసాన్ని, అదే సమయంలో వారి అప్రమత్తతను పరీక్షించే ఒక విలక్షణ మైన 'సంస్కృతి పండుగ'గా దీనిని అభివర్ణించవచ్చు.

ఈ దినోత్సవం పుట్టుక గురించి కచ్చితమైన చారిత్రక ఆధారాలు లేనప్పటికీ, అత్యధికంగా ప్రాచుర్యంలో ఉన్న వాదన 16వ శతాబ్దపు క్యాలెండర్ మార్పులతో ముడిపడి ఉంది. 1582వ సంవత్సరంలో ఫ్రాన్స్ దేశం జూలియన్ క్యాలెండర్ నుంచి గ్రిగోరియన్ క్యాలెండర్‌కు మారింది. అంతకుముందు హిందూ నూతన సంవత్సరం తరహాలోనే వసంత కాలం ప్రారంభంలో, అంటే మార్చి చివరిలో ప్రారంభమై ఏప్రిల్ 1తో ముగిసేలా నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు. అయితే గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం జనవరి 1ని నూతన సంవత్సరంగా ప్రకటించినప్పుడు, సమాచార లోపం వల్ల లేదా పాత పద్ధతులపై మక్కువతో కొందరు ఏప్రిల్ 1నే నూతన సంవత్సరాన్ని జరుపు కుంటూ ఉండేవారు. అటువంటి వారిని విజ్ఞానవంతులు 'ఏప్రిల్ మూర్ఖులు' (April Fools) అని పిలుస్తూ, వారి వీపుపై కాగితపు చేపలను అతికించడం లేదా లేని విందులకు ఆహ్వానించడం వంటి సరదా మోసాలకు పాల్పడేవారు. ఈ సంప్రదాయమే కాలక్రమేణా 'ఏప్రిల్ ఫూల్' అనే అంతర్జాతీయ పదప్రయోగానికి నాంది పలికింది.

ఈ ఆచారం కేవలం ఫ్రాన్స్‌కే పరిమితం కాకుండా 18వ శతాబ్దం నాటికి బ్రిటన్, స్కాట్లాండ్ వంటి దేశాలకు విస్తరించింది. స్కాట్లాండ్‌లో దీనిని రెండు రోజుల పాటు అత్యంత ఉత్సాహంగా జరుపుకునేవారు. అక్కడ దీనిని 'హంట్ ది గౌక్' (Hunt the Gowk) అని పిలుస్తారు. 'గౌక్' అంటే స్కాటిష్ భాషలో కోకిల లేదా మూర్ఖుడు అని అర్థం. ఒక వ్యక్తిని పనికిరాని లేదా ఉనికిలో లేని పని మీద సుదూర ప్రాంతాలకు పంపించి, అతడు తిరిగి వచ్చాక ఎగతాళి చేయడం ద్వారా వారు వినోదం పొందేవారు. దీనికి కొనసాగింపుగా రెండో రోజున వ్యక్తుల వెనుక భాగంలో 'నన్ను తన్నండి' వంటి బోర్డులు తగిలించి హాస్యాన్ని పండించేవారు. ఇంగ్లాండ్‌లో మాత్రం దీనికి ఒక నైతిక పరిమితి ఉండేది; మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే ఇత రులను ఫూల్ చేయాలని, ఆ తర్వాత చేసే మోసాలు చేసేవారికే వర్తిస్తాయని వారు భావించేవారు. భారత దేశం విషయానికి వస్తే, ఈ సంస్కృతి బ్రిటిష్ పాలన కాలంలో దేశంలోకి ప్రవేశించింది. పాశ్చాత్య విద్య, జీవ నశైలితో పాటు ఈ వినోద దినం కూడా భారతీయుల దైనందిన జీవితంలో భాగమైంది. ప్రారంభంలో కేవలం మెట్రో నగరాలు, విద్యావంతులకే పరిమితమైన ఈ వేడుకలు, నేడు సమాచార విప్లవం పుణ్యమా అని కుగ్రా మాలకు కూడా పాకాయి. ముఖ్యంగా భారతీయ యువత, విద్యార్థులు తమ సృజనాత్మకతను ఉపయో గించి వినూత్నమైన 'ప్రాంక్స్' (Pranks) చేస్తూ ఈ రోజును ఉత్సాహంగా గడుపుతున్నారు.

ఆధునిక యుగంలో ఏప్రిల్ ఫూల్ డే స్వరూపం పూర్తిగా మారిపోయింది. ఒకప్పుడు వ్యక్తిగత స్థాయిలోనే ఉండే ఈ అల్లరి, నేడు మీడియా మరియు డిజిటల్ వేదికల ద్వారా సామాజిక స్థాయికి చేరుకుంది. వార్తా సంస్థలు కూడా ఈ రోజున పాఠకులను ఆకట్టుకోవడా నికి 'కల్పిత వార్తలను' వాస్తవాల వలె ప్రచురించడం ఒక ఆనవాయితీగా మారింది. 1957లో బీబీసీ ప్రసారం చేసిన 'స్విస్ స్పఘెట్టి చెట్ల సాగు' వార్త ఇప్పటికీ చరిత్రలో నిలిచిపోయింది. చెట్లకు స్పఘెట్టి కాస్తుందని నమ్మి వందలాది మంది ప్రజలు ఆ చెట్లను ఎలా పెంచాలో అడిగిన సందర్భం మీడియా పవర్ ఏమిటో నిరూపిం చింది. అలాగే 1998లో 'బర్గర్ కింగ్' సంస్థ ఎడమ చేతి వాటం ఉన్నవారి కోసం ప్రత్యేక బర్గర్లను తయారు చేశామని ప్రకటించి సంచలనం సృష్టించింది. ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో ఈ ధోరణి మరింత పెరిగింది. గణాంకాల ప్రకారం ఏప్రిల్ 1న సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అయ్యే సమాచారంలో దాదాపు 20 శాతం వరకు కేవలం వినోదం కోసమే సృష్టించిన ప్రాంక్ కంటెంట్ ఉంటుందని అంచనా. ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలు ఈ రోజున ఫేక్ వార్తలతో నిండిపోతుంటాయి. ఇది ఒక రకంగా మానసిక ఉల్లాసాన్ని కలిగించినప్పటికీ, డిజిటల్ యుగంలో సమాచార విశ్వసనీయతపై తీవ్రమైన ప్రశ్నలను కూడా లేవనెత్తుతోంది. ఏది నిజం, ఏది అబద్ధం అని తేల్చుకోలేని స్థితిలో సామాన్యులు పడి పోవడం ఈ పండుగలోని ప్రతికూల అంశం.

మానసిక శాస్త్రవేత్తల విశ్లేషణ ప్రకారం, ఏప్రిల్ ఫూల్ జరుపుకోవడం వెనుక మానవ సహజమైన సృజనాత్మ కత మరియు సామాజిక అనుసంధానత దాగి ఉన్నాయి. ఇతరులను సున్నితంగా ఆటపట్టించడం ద్వారా మనుషుల మధ్య ఉన్న గ్యాప్ తగ్గుతుంది, సంబంధాలు మరింత సన్నిహితమవుతాయి. నవ్వు అనేది ఒక గొప్ప ఔషధంగా పనిచేసి, నిత్య జీవితంలోని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

అయితే, ఈ హాస్యం అనేది ఒక కత్తి మీద సాము వంటిది. వినోదం మోతాదు మించితే అది విషాదానికి దారితీస్తుంది. ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, మరణాలు లేదా తీవ్రమైన ఆర్థిక నష్టాలకు సంబంధిం చిన అబద్ధాలు ఆడటం వల్ల వ్యక్తుల భావోద్వేగాలు దెబ్బ తింటాయి. అందుకే నేడు అంతర్జాతీయ స్థాయిలో 'ఎథి కల్ ఏప్రిల్ ఫూలింగ్' (Ethical April Fooling) అనే భావన ప్రాచుర్యంలోకి వస్తోంది. అంటే, ఎవరి మనసును గాయపరచకుండా, ఎవరికీ హాని చేయకుండా కేవలం నవ్వును మాత్రమే పంపిణీ చేయడమే ఈ దినోత్సవం యొక్క అసలైన ఉద్దేశం కావాలి. అనేక బాధ్యతాయుతమైన సంస్థలు ఇప్పుడు తమ ప్రాంక్ వార్తల కింద ఇది ఏప్రిల్ ఫూల్ జోక్ అని చిన్న అక్షరాలతో సూచించడం ప్రారంభించాయి.

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఈ దినోత్సవానికి వేర్వేరు పేర్లు, పద్ధతులు ఉన్నాయి. ఫ్రాన్స్‌లో పిల్లలు కాగితంపై చేప బొమ్మలను గీసి, ఇతరులకు తెలియ కుండా వారి వెనుక అంటిస్తారు; దీనిని 'పోయ్సన్ డ్ ఏప్రిల్' (April Fish) అంటారు. చేప సులభంగా గాలానికి చిక్కుతుంది కాబట్టి, అమాయకులను చేపతో పోలుస్తూ ఈ ఆచారం మొదలైంది. ఇటలీ, బెల్జియం లలో కూడా ఇలాంటి పద్ధతులే కనిపిస్తాయి. స్పెయిన్ మరియు లాటిన్ అమెరికా దేశాల్లో మాత్రం ఏప్రిల్ 1కి బదులుగా డిసెంబర్ 28న 'హోలీ ఇన్నోసెంట్స్ డే' పేరుతో ఇలాంటి వినోద కార్యక్రమాలు నిర్వహిస్తారు. అయితే నేడు టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ ఏప్రిల్ ఫూల్ డే కొత్త సవాళ్లను ఎదుర్కొంటోంది. డీప్‌ఫేక్ వీడియోలు, కృత్రిమ మేధస్సు (AI) సాయంతో సృష్టించే తప్పుడు సమాచారం సమాజంలో అశాంతికి దారితీసే ప్రమాదం ఉంది. గతంలో కేవలం ఒక చిన్న జోక్ లా ఉండే ఈ అంశం, ఇప్పుడు సైబర్ భద్రత మరియు సమాచార అప్రమత్తతకు పరీక్షగా మారింది. కాబట్టి, సోషల్ మీడియా వినియోగదారులు ఏప్రిల్ 1న వచ్చే వార్తలను గుడ్డిగా నమ్మకుండా, వాటి మూలాలను సరిచూసుకో వడం అత్యవసరం.

ఏప్రిల్ ఫూల్ డే అనేది మానవ స్వభావంలోని అల్లరిని, సృజనాత్మకతను మరియు హాస్య చైతన్యాన్ని ప్రదర్శించే ఒక వేదిక. ఇది శతాబ్దాలుగా రూపాంతరం చెందుతూ, క్యాలెండర్ మార్పుల నుంచి డిజిటల్ ప్రాంక్స్ వరకు ప్రయాణించింది. సమాజంలో పెరుగు తున్న యాంత్రిక జీవనంలో ఇటువంటి సందర్భాలు కాస్తంత ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే సమాచార విప్లవ యుగంలో ఉన్న మనం వినోదాన్ని, బాధ్యతను వేరు చేసి చూడలేము. మన హాస్యం ఎదుటివారి కళ్లలో నీళ్లు తెప్పించకూడదు, వారి గౌరవానికి భంగం కలిగిం చకూడదు. సాంప్రదాయం, సంస్కృతి మరియు ఆధుని కతను మేళవిస్తూ, సమాజ నైతిక విలువలను కాపాడుతూ జరుపుకున్నప్పుడే ఈ 'ముగ్ధుల దినోత్సవా నికి' ఒక సార్థకత ఏర్పడుతుంది. నవ్వుతూ, నవ్విస్తూ, ఆరోగ్యకరమైన హాస్యంతో ప్రపంచాన్ని మరింత ఆనంద మయం చేయడం మనందరి బాధ్యత. అది అప్రమత్తతతో కూడిన ఆనందమైనప్పుడే సమాజం ఆరోగ్యకరమైన దిశలో పయనిస్తుంది. ఏప్రిల్ ఫూల్ కేవలం ఒక మోస పూరిత వినోదం కాదు, అది మనుషుల మధ్య ప్రేమాభి మానాలను పంచుకునే ఒక మధురమైన సందర్భం కావాలి.


**రామ కిష్టయ్య సంగన భట్ల**
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494


# దేశభక్తికి నిలువుటద్దం

### అండమాన్ గడ్డపై అరుదైన గౌరవం పొందిన ధర్మపురి వాసి తెలుగు బిడ్డ
### క్రమశిక్షణే ఆయుధంగా.. సమయపాలనే ప్రాణంగా: డాక్టర్ గోపాల్ శాస్త్రి జీవన యానం




తెలంగాణలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి పుణ్యనేలపై జన్మించి, నమ్మిన విలువల కోసం అహర్నిశలు శ్రమించి, విద్యా-రక్షణ రంగాల మధ్య ఒక బలమైన సేతువుగా నిలిచిన మహోన్నత వ్యక్తిత్వం డాక్టర్ గోపాల్ కెవి శాస్త్రి. ఒక సాధారణ గ్రామీణ వాతావరణంలో అడుగులు వేసి, తన క్రమశిక్షణ, పట్టుదల, మేధస్సుతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS) వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో కార్యనిర్వాహక ఉన్నతాధికారిగా ఎదగడం ఆయన అసాధారణ ప్రయాణానికి నిదర్శనం. ఆధునిక సాంకేతిక యుగంలో ముంబై కేంద్రంగా సాగిన ఆయన వృత్తి జీవితం కేవలం కార్పొరేట్ విజయాలకే పరిమితం కాలేదు. అడ్మినిస్ట్రేషన్, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, మానవ వనరుల వినియోగంలో ఆయన ప్రదర్శించిన నైపుణ్యం సంస్థాగత వృద్ధికి పీఠం వేయడమే కాక, దేశసేవ పట్ల ఆయనలో ఉన్న అచంచలమైన నిబద్ధతను ఎప్పటికప్పుడు చాటుతూనే ఉంది. సాంకేతిక శిఖరాలను అధిరోహించినప్పటికీ, తన మూలాలను మరువకుండా సమాజ శ్రేయస్సు కోసం ఆయన పడ్డ తపన ఆరాధనీయం.

డాక్టర్ శాస్త్రి జీవితంలో అత్యంత కీలకమైన మరియు హృదయ విదారకమైన ఘట్టం 1993 నాటి మహారాష్ట్ర లోని లాతూర్ భూకంపం. దేశాన్ని కుదిపేసిన ఆ మహా విపత్తు సమయంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోగా, లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. అటువంటి సంక్షోభ సమయంలో కేవలం సానుభూతి చూపడమే కాకుండా, క్షేత్రస్థాయిలో పునర్నిర్మాణానికి ఆయన ఒక బృహత్ ప్రణాళికను సిద్ధం చేశారు. విపత్తు నిర్వహణలో సమయపాలన, వనరుల సమర్థ వినియోగం, పక్కా ప్రణాళికాబద్ధమైన పునరావాస చర్యలతో ఆయన రూపొందించిన ప్రాజెక్ట్ ప్రభుత్వానికి, సమాజానికి ఒక దిశానిర్దేశం చేసింది. ఈ నిరుపమాన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం, ఆయనను 'భారత రాష్ట్రపతి అవార్డు'తో సత్కరించడం ఆయన కృషికి, మానవతా దృక్పథానికీ దక్కిన అత్యున్నత గౌరవం. దేశాధ్యక్షుని చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం ఆయన వ్యక్తిగత జీవితంలో చిరస్మరణీయ ఘట్టమే కాక, విపత్తు సమయంలో సామాజిక బాధ్యతను ఎలా నెరవేర్చాలో భవిష్యత్ తరాలకు ఒక పాఠంలా నిలిచింది.

డాక్టర్ శాస్త్రి కేవలం సాంకేతిక నిపుణుడే కాదు, సైనిక క్రమశిక్షణను పుణికి పుచ్చుకున్న యోధుడు. ఎయిర్ వింగ్‌లో ఫ్లైట్ క్యాడెట్‌గా శిక్షణ పొందిన అనుభవం ఆయనలో మొక్కవోని ధైర్యాన్ని, సమయపాలన పట్ల అంకితభావాన్ని నూరిపోశాయి. రక్షణ రంగానికి సంబంధించి ఆయన చేపట్టిన పలు ప్రాజెక్టులు విద్యా, రక్షణ రంగాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాయి. ఈ క్రమంలోనే ఇటీవల అండమాన్ నికోబార్ దీవుల్లోని కోశిష్ హాల్‌లో జరిగిన ఒక అపురూప వేడుక ఆయన కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలిచింది. భారత సైన్యానికి చెందిన 19 పంజాబ్, 154 టిఏ బీహార్, 2/4 గోర్ఖా రైఫిల్స్, 172 టిఏ మద్రాస్ వంటి ప్రసిద్ధ యూనిట్ల కమాండింగ్ అధికారులు, డిప్యూటీ కమాండర్ల సమక్షంలో బ్రిగేడియర్ జి. పి. సింగ్ చేతుల మీదుగా ఆయన "హానర్ ఫర్ ఎక్సలెన్స్ – అంఫిబియన్ యోధ – గౌరవ పతకం" అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు మేజర్ చిన్మయ్ గోపాల్ శాస్త్రి కూడా పాల్గొనడం, ఆ కుటుంబంలో తరతరాలుగా ప్రవహిస్తున్న దేశభక్తికి, కర్తవ్య నిష్ఠకు అద్దం పట్టింది.

ఆ వేదికపై డాక్టర్ శాస్త్రి చేసిన ప్రసంగం ఆలోచింపజేసేదిగా సాగింది. "ఆర్మ్డ్ ఫోర్సెస్‌లో సమయపాలన" అనే అంశంపై ఆయన మాట్లాడుతూ, యుద్ధ క్షేత్రంలో ఒక సెకను కాలం కూడా ప్రాణాలను కాపాడగలదని లేదా ప్రాణాంతకం కాగలదని ఎంతో లోతుగా వివరించారు. సైనిక శిక్షణలో సమయపాలన అనేది కేవలం ఒక నియమం కాదని, అది ఒక జీవన విధానమని ఆయన ఉద్ఘాటించారు. నేటి డిజిటల్ యుగంలో యువత సమయాన్ని వృధా చేస్తున్న తరుణంలో, సైనిక వ్యవస్థలోని క్రమశిక్షణను సామాన్య ప్రజలు కూడా అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రసంగం ముగిసిన తర్వాత అక్కడ ఉన్న సైనిక ఉన్నతాధికారులందరూ లేచి నిలబడి చప్పట్లతో ఆయనకు 'స్టాండింగ్ ఓవేషన్' ఇవ్వడం ఆయన సందేశం ఎంతటి ప్రభావాన్ని చూపిందో తెలియ జేస్తుంది.

ధర్మపురిలో మొదలైన ఒక సామాన్య ప్రయాణం, రాష్ట్రపతి భవన్ మెట్లు ఎక్కి, నేడు అండమాన్ నికోబార్ దీవుల్లో సైనిక వందనం అందుకునే స్థాయికి చేరడం నిజంగా స్ఫూర్తిదాయకం. దేశ రక్షణ, సామాజిక సేవ, వృత్తిపరమైన ఉత్కృష్టత ఈ మూడింటి కలయికే డాక్టర్ గోపాల్ కెవి శాస్త్రి. ఆయన జీవితం రాబోయే తరాలకు నిరంతరం వెలుగునిచ్చే దారిదీపం


**రామ కిష్టయ్య సంగన భట్ల**
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

చురకలు


# దశాబ్దాల నిరీక్షణ.. అలుపెరుగని పోరాటం




## మంత్రి అడ్లూరి నూతన అధ్యాయం

**విద్యార్థి నాయకుడి నుండి రాష్ట్ర మంత్రి వరకు: అడ్లూరి అసాధారణ ప్రయాణం**
**ఏప్రిల్ 1... అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినం సందర్భంగా...**

తెలంగాణ రాజకీయ యవనికపై అలుపెరుగని పోరాటానికి, మొక్కవోని దీక్షకు నిలువుటద్దం అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర క్యాబినెట్ మంత్రి వరకు ఆయన సాగించిన ప్రస్థానం కేవలం ఒక వ్యక్తి విజయగాథ మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యంలో పట్టుదల ఉంటే ఏ స్థాయికైనా ఎదగవచ్చని నిరూపించే ఒక స్ఫూర్తిదాయక పాఠం. వరుస పరాజయాలు ఎదురైనా కుంగిపోకుండా, ప్రజాక్షేత్రమే తన కార్యక్షేత్రంగా మార్చుకున్న లక్ష్మణ్ కుమార్ రాజకీయ ప్రయాణం అత్యంత విలక్షణమైనది. 1968 ఏప్రిల్ 1న ఒక సాధారణ మధ్యతరగతి కు టుంబంలో జన్మించిన ఆయన, చిన్నతనం నుంచే సామాజిక స్పృహను కలిగి ఉండేవారు. ఆయన విద్యా భ్యాసం సాగుతున్న కాలంలోనే సమాజంలోని అసమానతలు, పేదరికం ఆయనను ఆలోచింప జేశాయి. ఈ క్రమంలోనే విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకున్నారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా, తోటి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గొంతు ఎత్తడం ద్వారా ఆయన రాజకీయ ప్రస్థానానికి బలమైన పునాది పడింది.

లక్ష్మణ్ కుమార్ రాజకీయ ప్రయాణం కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఎన్ఎస్‌యూఐ (NSUI) ద్వారా ప్రారంభమైంది. 1982 నుండి 1985 వరకు గోదావరిఖని జూనియర్ కళాశాల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి, విద్యార్థుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేశారు. అనంతరం 1986 నుండి 1994 వరకు కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేసి, జిల్లా వ్యాప్తంగా విద్యార్థి విభాగం బలోపేతానికి విశేష కృషి చేశారు. ఈ దశలో ఆయనకు ప్రజా సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకునే దృష్టి, సంస్థాగత నిర్వహణలో అపారమైన నైపుణ్యం ఏర్పడింది. యువజన దశలో ఆయన రాజకీయాలు మరింత విస్తరించాయి. 1996 నుండి 2001 వరకు ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయన, రాష్ట్రవ్యాప్తంగా యువతను రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు యువజన శక్తిని సమీకరించి పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించారు. ఈ కాలంలోనే ఆయనకు రాజకీయ వ్యూహరచనలో అనుభవం పెరిగి, నాయకత్వ సామర్థ్యం మరింత మెరుగు పడింది.

ఎన్నికల రాజకీయాల్లో ఆయన తొలి ప్రయత్నం 1999లో జరిగింది. మేడారం నియోజకవర్గం నుండి అసెంబ్లీకి పోటీ చేసినప్పటికీ విజయం సాధించలేక పోయారు. అయినప్పటికీ ఆయన వెనుకడుగు వేయకుండా ప్రజల మధ్యే ఉండి తన సేవలను కొనసాగించారు. 2006లో ధర్మారం (ఎస్సీ) రిజర్వుడ్ స్థానం నుంచి జడ్పీటీసీగా పోటీ చేసి గెలుపొందడం ఆయన రాజకీయ ప్రస్థానంలో ఒక కీలక మలుపుగా నిలిచింది. ఈ విజయం ద్వారా ఆయనకు స్థానిక స్థాయిలో బలమైన ప్రజా మద్దతు ఏర్పడింది. పరిపాలనా అనుభవం కూడా ఆయనకు సమృద్ధిగా లభించింది. 2010 నుండి 2012 వరకు కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసి, జిల్లా అభివృద్ధికి పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా మరియు ఆరోగ్య రంగాల బలోపేతం వంటి అంశాల్లో ఆయన తీసుకున్న చర్యలు ప్రజల ప్రశంసలు పొందాయి. అనంతరం 2013 నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి, దళితుల ఆర్థిక అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు అమలు చేశారు.

అయితే ఎన్నికల రాజకీయాల్లో ఆయనకు వరుసగా తీవ్రమైన సవాళ్లు ఎదురయ్యాయి. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో, 2010 ఉప ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమి చవిచూశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా 2014, 2018 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసినప్పటికీ విజయం సాధించలేక పోయారు. వరుసగా నాలుగు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా, ఆయన నియోజకవర్గాన్ని వదిలి వెళ్లలేదు. "ఓటమి గెలుపుకు తొలిమెట్టు" అనే నానుడిని ఆయన అక్షరాలా నిజం చేశారు. ప్రతి పరాజయాన్ని విశ్లేషించి, ప్రజలతో మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేశారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ తన స్థాయిని పెంచుకున్నారు. ఈ క్రమంలోనే ఆయనకు పార్టీ సంస్థాగత బాధ్యతలు కూడా లభించాయి. జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులై, పార్టీని గ్రామ స్థాయి నుంచి పునర్నిర్మించడంలో కీలక పాత్ర పోషించారు. పార్టీ కార్యకర్తలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొని, సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేశారు.

దశాబ్దాల నిరీక్షణకు, పట్టుదలకు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితం దక్కింది. ధర్మపురి (ఎస్సీ) నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన లక్ష్మణ్ కుమార్, తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై 22,039 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ విజయం ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కీలక ఘట్టం. దాదాపు రెండు దశాబ్దాల పాటు చేసిన కృషికి ఇది ప్రతిఫలంగా నిలిచింది. అనంతరం 2023 డిసెంబర్ 9న ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి, ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతలను ప్రారంభించారు. ఆయన ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం, 2023 డిసెంబర్ 15న ఆయనను ప్రభుత్వ విప్‌గా నియమించింది. శాసన సభలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ బాధ్యతలో ఆయన చూపిన సమర్థత, నాయకత్వం ఆయనకు మంత్రిత్వ స్థానం పొందడానికి దోహదపడింది.

2025 జూన్ 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జూన్ 11న ఆయనకు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి కీలక శాఖలను కేటాయించడం జరిగింది. ఈ శాఖలు సామాజికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి సంబంధించినవిగా ఉండటంతో, ఆయనపై బాధ్యత మరింత పెరిగింది. తదుపరి ఆయనకు పరిపాలనా బాధ్యతలు మరింత విస్తరించాయి. 2025 జూన్ 12న నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా నియమితులై, ఆ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించే బాధ్యతలను స్వీకరించారు. జూన్ 21న సచివాలయంలో మంత్రిగా అధికారికంగా బాధ్యతలు చేపట్టి, పాలనలో చురుకుగా పాల్గొంటున్నారు. అలాగే 2025 జూలై 7న టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్‌చార్జ్ వ్యవస్థలో భాగంగా వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్‌గా కూడా నియమితులయ్యారు.

అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రస్థానం నేటి తరం రాజకీయ నాయకులకు ఒక దిక్సూచి. రాజకీయం అంటే కేవలం పదవులు అనుభవించడం కాదు, అపజయాలను ఎదుర్కొంటూనే ప్రజల కోసం నిలబడటం అని ఆయన నిరూపించారు. సామాన్య విద్యార్థి నాయకుడి నుండి రాష్ట్ర మంత్రి వరకు సాగిన ఆయన ప్రయాణం తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. ఆయన వ్యక్తిత్వంలో స్థిరత్వం, సంస్థాగత నైపుణ్యం, సామాజిక నిబద్ధత అనే మూడు ప్రధాన అంశాలు కనిపిస్తాయి. రాజకీయాల్లో గెలుపోటములు సహజం, కానీ ఓడిపోయినప్పుడు నియోజకవర్గాన్ని మార్చకుండా అదే స్థానంలో నిలబడి పోరాడటం ఆయన గొప్పతనం. జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆయన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసిన తీరు, కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా చూడటం ఆయన ప్రత్యేకత. దళిత, గిరిజన మరియు మైనారిటీ వర్గాల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి ఆయన చేపట్టే వినూత్న కార్యక్రమాల్లో స్పష్టంగా కనిపిస్తుంది.

రాబోయే రోజుల్లో ఆయన నేతృత్వంలో తెలంగాణలోని వెనుకబడిన వర్గాల జీవితాల్లో వెలుగులు నిండుతాయని సామాన్య ప్రజలు ఆశిస్తున్నారు. ముఖ్యంగా సంక్షేమ శాఖల మంత్రిగా ఆయన వికలాంగులు, వృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత కోసం తీసుకునే నిర్ణయాలు సామాజిక న్యాయం దిశగా సాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో క్రమశిక్షణ, పట్టుదల, సామాజిక నిబద్ధత కలగలిపిన ప్రస్థానంతో ఎదిగిన నాయకుల్లో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నారు. ఆయన జీవితం సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన ఒక నాయకుడి స్ఫూర్తిదాయక గాథ. ప్రజా సేవయే పరమావధిగా భావించి, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఆయన పాత్ర భవిష్యత్తు తెలంగాణ నిర్మాణంలో మరింత ప్రాధాన్యతను సంతరించు కోవడం ఖాయం. క్రమశిక్షణ, ప్రజా సేవా దృక్పథం కలగలిపితే రాజకీయాల్లో విజయాన్ని సాధించవచ్చని ఆయన నిరూపించారు. సంక్షేమ పథకాల అమలు, విద్యా అవకాశాల విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపు వంటి

**రామ కిష్టయ్య సంగన భట్ల**
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494



## ఘనంగా సీతారామ చంద్ర స్వామి రథోత్సవం



**బెజ్జంకి:** శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో రథోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.మండలంలోని దాచారం గ్రామంలో మంగళవాయిద్యాల మధ్య స్వామివారిని అలంకరించిన రథంలో పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లారు.గ్రామ మహిళలు మంగళహారతులతో పాల్గొన్నారు. భక్తులు "జై శ్రీరామ్" నినాదాలతో రథాన్ని లాగుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.అనంతరంభక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బైరా మనసా రాజేందర్,ఉప సర్పంచ్ ధీటి బాల నర్సు,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలి

- ఆటో డ్రైవర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరం
- నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రాణాంతకం: ఏసీపీ కిరణ్ కుమార్
- వారంలోగా వాహన పత్రాలు సిద్ధం చేసుకోవాలని ఆదేశం




**మంచిర్యాల (బెల్లంపల్లి):**రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుంటోందని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి పద్మశాలి భవనంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లే నిత్యం వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఏసీపీ ఆవేదన వ్యక్తం చేశారు. కంటి చూపు లోపం కూడా ప్రమాదాలకు ఒక కారణమని గుర్తించి, ఆటో డ్రైవర్ల కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందని, తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తు కూడా వారి డ్రైవింగ్‌పైనే ఆధారపడి ఉంటుందని గుర్తు చేశారు.

**వారం రోజుల్లో స్పెషల్ డ్రైవ్...**

ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఏసీపీ స్పష్టం చేశారు. వారం రోజుల్లోగా అందరూ తమ వాహన పత్రాలను సిద్ధం చేసుకోవాలని, ఆ తర్వాత బెల్లంపల్లిలో ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) చేపడతామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని తెలిపారు. హెల్మెట్ ధరించడం, వాహన పత్రాలు కలిగి ఉండటం వంటి కనీస జాగ్రత్తలను కూడా పోలీసులు పదేపదే చెప్పాల్సి రావడం దురదృష్టకరమన్నారు.

**కంటి పరీక్షలు.. అద్దాల పంపిణీ...**

నేత్ర వైద్య నిపుణులు అంజయ్య బృందం ఆటో డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు, రూరల్ సీఐ హనోక్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అరుణ సుందరి, వినోద్, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష
- తెలంగాణ గీతం, సీఎం సందేశంతో సభల ప్రారంభం

**మంచిర్యాల:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సభలను స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలన్నారు. సభల ప్రారంభంలో తెలంగాణ గీతం ఆలపించాలని, అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల జాబితాలను ప్రజలకు వివరించాలన్నారు.

**కొత్త పథకాలపై అవగాహన**

జూన్ 2 నుండి ప్రారంభం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కళాకారుల ద్వారా ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఏప్రిల్ 1 నుండి ఆన్‌లైన్ ద్వారానే ఇసుక రవాణా అనుమతులు ఉంటాయని స్పష్టం చేశారు.

**జిల్లాలో సర్వం సిద్ధం: కలెక్టర్ కుమార్ దీపక్**

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. సభలు జరిగే చోట ఫ్లెక్సీలు, ఆడియో సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామని, మహిళలకు, పురుషులకు ప్రత్యేక వసతులతో పాటు తాగునీటి సౌకర్యం కల్పిస్తామని వివరించారు. ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్ల పర్యవేక్షణలో సభలు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# కొత్త ఆర్థిక సంవత్సరం.. కొత్త రూల్స్!

**ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న కీలక ఆర్థిక మార్పులు**

## పన్నుల విధానం నుంచి ఈపీఎఫ్ఓ వరకు కొత్త నిబంధనలు




- సామాన్యుడి జేబుపై నేరుగా ప్రభావం చూపే అంశాలివే..
- ముందే జాగ్రత్త పడకపోతే ఆర్థిక నష్టాలు తప్పవు!

**బిజినెస్ డెస్క్**

మార్చి 31తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది. ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27) ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలు కీలకమైన ఆర్థిక నిబంధనలు మారబోతున్నాయి. ఆదాయపు పన్ను మొదలుకొని, బ్యాంకింగ్, పెట్టుబడుల వరకు అనేక అంశాల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి. సామాన్యుడి జేబుపై నేరుగా ప్రభావం చూపే ఈ కొత్త రూల్స్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవడం ఎంతో అవసరం. ఆ మార్పులేంటో ఇక్కడ చూద్దాం..

### కొత్త పన్ను విధానమే డిఫాల్ట్

ఏప్రిల్ 1 నుంచి ఆదాయపు పన్నుకు సంబంధించి 'కొత్త పన్ను విధానం' డిఫాల్ట్ ఆప్షన్‌గా మారుతుంది. పాత పన్ను విధానం కావాలనుకునే వారు ప్రత్యేకంగా దాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. లేకపోతే ఆటోమేటిక్‌గా కొత్త విధానంలోకి మారిపోతారు. ఉద్యోగులు తమ సంస్థలకు ముందే ఈ విషయాన్ని స్పష్టం చేయాలి. ఏ విధానం ఎంచుకుంటే పన్ను ఆదా అవుతుందో ముందే లెక్కలు వేసుకోవడం మంచిది.

### ఈపీఎఫ్ఓ ఖాతాల ఆటోమేటిక్ బదిలీ

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఖాతాదారులకు ఇది గొప్ప ఊరట. ఏప్రిల్ 1 నుంచి 1 కంపెనీలో ఉద్యోగం మానేసి వేరే కంపెనీలో చేరినప్పుడు, పాత ఈపీఎఫ్ ఖాతాలోని డబ్బు ఆటోమేటిక్‌గా కొత్త ఖాతాలోకి బదిలీ అవుతుంది. గతంలోలాగా దీనికోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఈ నిబంధనతో కోట్లాది మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది.

### ఫాస్టాగ్ కేవైసీ తప్పనిసరి

వాహనదారులకు ఇది చాలా ముఖ్యమైన గమనిక. ఏప్రిల్ 1 నాటికి ఫాస్టాగ్ కేవైసీ (నో యువర్ కస్టమర్) అప్‌డేట్ చేసుకోకపోతే, ఆ ఖాతాలు పనిచేయవు. బ్యాంకులు ఇప్పటికే ఖాతాదారులకు ఈ మేరకు మెసేజ్‌లు పంపుతున్నాయి. కేవైసీ పూర్తి చేయని ఫాస్టాగ్‌లను టోల్ ప్లాజాల వద్ద బ్లాక్‌లిస్ట్‌లో పెట్టే అవకాశం ఉంది.

### ఎన్పీఎస్ ఖాతాలకు టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పీఎస్) ఖాతాల్లో భద్రతను పెంచేందుకు పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అథారిటీ ఏప్రిల్ 1 నుంచి టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ విధానాన్ని తీసుకొస్తోంది. ఇప్పటివరకు కేవలం ఐడీ, పాస్‌వర్డ్‌తో లాగిన్ అయ్యే అవకాశం ఉండేది. ఇకపై పాస్‌వర్డ్‌తో పాటు ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని కూడా తప్పనిసరిగా నమోదు చేయాలి.

### క్రెడిట్ కార్డుల నిబంధనల్లో మార్పులు

చాలా బ్యాంకులు తమ క్రెడిట్ కార్డుల నిబంధనలను ఏప్రిల్ నుంచి మారుస్తున్నాయి. ముఖ్యంగా విమానాశ్రయాల్లోని లాంజ్ యాక్సెస్, కార్డులపై వచ్చే రివార్డ్ పాయింట్ల విషయంలో కఠిన నిబంధనలు అమలు కానున్నాయి. గత 1 నెలలో కనీస ఖర్చు చేస్తేనే ఉచిత లాంజ్ యాక్సెస్ ఇచ్చేలా ఎస్బీఐ, ఐసీఐసీఐ లాంటి బ్యాంకులు కొత్త రూల్స్ పెట్టాయి.

### మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులపై ఆంక్షలు

మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడిదారులు మార్చి 31 లోపు తమ పాన్, ఆధార్ వివరాలతో కేవైసీ ప్రక్రియను పూర్తి చేయకపోతే ఏప్రిల్ 1 నుంచి ఇబ్బందులు తప్పవు. కేవైసీ లేని ఖాతాల నుంచి కొత్తగా పెట్టుబడులు పెట్టడానికి కుదరదు. ప్రతి నెలా కట్ అయ్యే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) లావాదేవీలు కూడా మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉంది.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




- ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరి చిరంజీవి

**ఆసిఫాబాద్:** కుమురం భీం అసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హరిత కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వంట కార్మికులకు నెలకు రూ. 10 వేల గౌరవ వేతనం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువులు, కోడిగుడ్లను ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని, ్ర న్ ఛానల్ ద్వారా బిల్లుల చెల్లింపు ప్రక్రియను క్రమబద్ధీకరించాలని కోరారు. అలాగే కార్మికులకు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో అల్పాహారం అందించినందుకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల సంఖ్య తగ్గడం వల్ల ఉపాధి కోల్పోయిన కార్మికులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి మెస్ ఛార్జీగా రూ. 25 చెల్లించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బుజ్జమ్మ, విజయ, ఆశక్క, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీఆర్ఎస్‌లో చేరిక

**ఆసిఫాబాద్ :** జిల్లా కాంగ్రెస్ యు వజన విభాగం అధ్యక్షుడు గుండ శ్యామ్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో సోమవారం చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చాలా కాలంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా యువతను ఏకం చేయడంలో గుండ శ్యామ్ కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బేకరీపై ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడి!

- పాడైన గుడ్లు, పురుగులతో కేకుల తయారీ
- అపరిశుభ్ర వాతావరణం.. రూ.9000 నిల్వ నాశనం
- ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ రద్దు.. యాజమాన్యంపై కేసు నమోదు



**కరీంనగర్:** కరీంనగర్‌లోని రేకుర్తి ప్రాంతంలో ఉన్న గణేష్ బెంగళూరు బేకరీపై సోమవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బేకరీ నుండి ఆర్డర్ చేసిన ఎగ్ పఫ్ నుండి తీవ్రమైన దుర్వాసన వస్తోందని వినియోగదారుల నుండి ఫిర్యాదు అందడంతో అధికారులు ఈ చర్య చేపట్టారు. సాయంత్రం 4 గంటల సమయంలో బేకరీ ఆవరణను తనిఖీ చేయగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. కేకులు, ఎగ్ పఫ్ తయారీలో పూర్తిగా పాడైన, పగిలిన గుడ్లను వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. వంటగది ప్రాంతం అంతా అశుభ్రంగా ఉండటమే కాకుండా.. మైదా, క్రీముల్లో పురుగులు కనిపించడం గమనార్హం. ఫ్రీజర్‌లో భద్రపరిచిన షుగర్ సిరప్, క్రీముల్లో సైతం పురుగులు ఉండటాన్ని అధికారులు తీవ్రంగా పరిగణించారు. నిల్వ ఉంచిన ప్రాంతంలో 14 ట్రేల నిండా సుమారు 420 పగిలిన గుడ్లు ఉన్నాయి. ఈ కుళ్ళిన గుడ్ల వల్ల వంటగది మొత్తం ఈగలతో నిండిపోయి భయంకరంగా ఉంది. సుమారు 7,000 రూపాయల విలువైన పాడైన కేకులతో పాటు మొత్తం 9,000 రూపాయల విలువైన నిల్వలను అధికారులు అక్కడికక్కడే నాశనం చేశారు. నిబంధనలను అతిక్రమించినందుకు బేకరీకి సంబంధించిన ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. అవసరమైన మార్పులు చేసే వరకు బేకరీ నిర్వహణకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఫుడ్ సేఫ్టీ చట్టం 2006 ప్రకారం బేకరీ యాజమాన్యంపై అడ్జుడికేషన్ చర్యలు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు.

# వేతనాలు చెల్లించకుంటే సమ్మె

**ఆసిఫాబాద్ :** జిల్లాలోని మిషన్ భ్గ రథ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తూ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. హరితకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ సెగ్మెంట్‌లోని 600 మంది కార్మికులకు వేతనాలు అందక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ అండ్‌టీ యాజమాన్యం వేతనాల చెల్లింపులో కాలయాపన చేస్తోందని విమర్శిస్తూ, ఏప్రిల్ 1 లోగా పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆత్మకూరి చిరంజీవి, బాలేష్, జంషద్, షకీర్, రఫీక్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎస్ ఉద్యోగుల డీఏ బకాయిలు ఏక మొత్తంలో చెల్లించాలి

- వాయిదా పద్ధతి సరికాదు.
- మ్యాచింగ్ గ్రాంట్ ను జమ చేయండి.
- పెండింగ్ డీఏలను విడుదల చేయాలి
- పాత పెన్షన్ పునరుద్ధరణ హామీని నిలబెట్టుకోవాలి:
- టీఎస్ సిపిఎస్ ఈయు జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్



**ఖమ్మం, :** డిఏ బకాయిలను వాయిదా పద్ధతిలో చెల్లించడం సరి కాదని , సిపిఎస్ ఉద్యోగులకు డీ ఏ బకాయిలను ఏకమొత్తంగా చెల్లించడంతోపాటు, పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని TSCPSEU ఖమ్మం జిల్లా అధ్యక్షులు చంద్రకంటి శశిధర్ డిమాండ్ చేశారు. పెండింగ్ డి ఏ లు, డీఏ బకాయిల విడుదల కోసం జిల్లాలోని పలు విద్యా సంస్థలలో మధ్యాహ్న భోజన సమయంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. అనేకమంది సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్న ఈ నిరసన కార్యక్రమాలలో శశిధర్ మాట్లాడుతూ.. సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన 90 శాతం డి ఏ బకాయిలను ఏకమొత్తంగా చెల్లించాలని.. వాయిదాల పద్ధతిలో సిపిఎస్ బకాయిలను చెల్లించడము న్యాయం కాదని, చివరకు ఆ బకాయిలు సైతం చెల్లించకపోవడం.. సిపిఎస్ ఉద్యోగుల చెల్లింపుల పట్ల ప్రభుత్వం తీరు అభ్యంతరకరమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం క్రమంగా విడుదల చేసే డి ఏ లను కూడా పెండింగ్లో ఉంచడం వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన వాపోయారు.

**సిపిఎస్ ఉద్యోగుల పట్ల పక్షపాతం వద్దు..**

బకాయిల చెల్లింపు కోసం ప్రభుత్వం ప్రతినెలా విడుదల చేస్తున్న 700 కోట్లలో సిపిఎస్ బకాయిలకు మొండి చేయి చూపిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. సిపిఎస్ ఉద్యోగులకు రావలసిన బకాయిల్లో ఏ ఒక్కరికి ఏ ఒక్క రూపాయి కూడా చెల్లింపులు జరగడం లేదని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానం సిపిఎస్ ఉద్యోగుల పాలిట యమపాశంగా మారిందని. పెండింగ్ బకాయిల కోసం ఎదురుచూపులే తప్ప ప్రభుత్వం న్యాయం చేయడం లేదని శశిధర్ ఆందోళన వ్యక్తం చేశారు.

**మ్యాచింగ్ గ్రాంట్ ను జమ చేయండి...**

సిపిఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన 10% మ్యాచింగ్ గ్రాంట్ వెనువెంటనే విడుదల చేయకపోవడంతో ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలియజేశారు. 2024 సంవత్సరంలో దాదాపు ఆరు నెలల మ్యాచింగ్ గ్రాంట్ ప్రభుత్వం జమ చేయని కారణంగా రిటైర్డ్ అయిన ఉద్యోగులు యాన్యుటి కొనుగోలు చేయలేక, చనిపోయిన సిపిఎస్ ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్ విడుదల కాక కుటుంబాలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీరు ఉద్యోగులను మానసిక వేదనకు లోను చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెల్లించాల్సిన 10% మ్యాచింగ్ గ్రాంట్లు వెనువెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ సకాలంలో 10% మ్యాచింగ్ గ్రాంటు జమ చేయని పక్షంలో.. జీవో 250 ప్రకారం సిపిఎస్ ఉద్యోగులకు వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుందని గుర్తు చేశారు.

**పెండింగ్ డిఏలు విడుదల చేయాలి.**

పెరిగిపోయిన నిత్యవసర సరుకుల ధరలు, ఖర్చులు నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అందాల్సిన డి ఏ లు విడుదల కాకపోవడంతో సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థికంగా తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని దయచేసి ప్రభుత్వం ఈ పరిస్థితులను గమనించి సానుకూలంగా స్పందించి వెంటనే పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**పాత పెన్షన్ పునరుద్ధరణ ఉత్తర్వులు ఇవ్వాలి**

ఎన్నికల హామీ మేరకు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో మాదిరిగా పాత పెన్షన్ పునరుద్ధరణ ఉత్తర్వులు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లాలో పలు విద్యాసంస్థలలో జరిగిన ఈ నిరసన కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సిపిఎస్ ఈయు జిల్లా అధ్యక్షులు చంద్రకంటి శశిధర్ తో పాటు భాషా, సురేష్, సుభాన్, లక్ష్మి తదితర సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**మంథని, మార్చి 31:** మంథని నియోజకవర్గనికి చెందిన చంద్రుపట్ల సునీల్ రెడ్డి బీజేపీ రాష్ట్ర పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మరోసారి నియామకం అయ్యారు. తన పై నమ్మకం తో రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన బాధ్యత కి అన్ని విధాలుగా కట్టుబడి ఉంటానని, తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు సునీల్ రెడ్డి వెల్లడించారు. కార్యకర్తలలో మరింత నూతన ఉత్సాహం కలిగిందని, రానున్న రోజుల్లో బీజేపీ పార్టీని మంథని నియోజకవర్గం లో మరింత బలోపేతం చేస్తానని సునీల్ రెడ్డి అన్నారు.

## పెద్దపల్లి పట్టణంలో వరుస దొంగతనాలు ..

స్థానికుల ఆందోళన..





**పెద్దపల్లి, మార్చి 31:** పెద్దపల్లి పట్టణంలో ఒకే రోజు రెండు బైక్ దొంగతనాలు, మరోవైపు చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. పెద్దపల్లి పట్టణంలో భద్రతా లోపాలు బయటపడుతున్నాయి. ఒకే రోజులో రెండు బైక్‌లు చోరీకి గురయ్యాయి. అందులో ఒకటి కానిస్టేబుల్ మోసిన్‌కు చెందిన బైక్ కావడం గమనార్హం. మరో బైక్ ఫైర్ స్టేషన్ సమీపంలో దొంగతనానికి గురైంది. ఇదే సమయంలో పెద్దపల్లి మున్సిపల్ బంధంపల్లి 1వ వార్డులో చైన్ స్నాచింగ్.. 3వ వార్డు ఐటిఐ కాలనిలో చైన్ స్నాచింగ్ కు యత్నం..., పల్సర్ బైక్ పై వచ్చి ఇంటి ముందు వాకింగ్ చేస్తున్న 70 ఏళ్ల వృద్ధురాలు మెడలో నుంచి మూడు తులాల గొలుసును ఎత్తికెళ్ళిన గుర్తు తెలియని దుండగులు. పోలీసులకు పిర్యాదు చేసిన బాధితురాలు లక్ష్మి నర్సింహా. స్థానికులు పట్టణంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి... పోలీస్ పహారా పెంచాలి" అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు.

## మావో అగ్ర నేత మల్ల రాజిరెడ్డిని కలిసిన తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి



**మంథని, మార్చి 31:** ఇటీవల మావోయిస్టు పార్టీ నుండి జనజీవన స్రవంతిలోకి వచ్చిన అగ్రనేత మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ ని కలిసిన తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడి. మల్ల రాజిరెడ్డిది మంథని దగ్గరలోనీ శాస్త్రుల్లపల్లి గ్రామము కాగా ప్రకాష్ రెడ్డి మంథని లో చదువుకునే రోజుల్లోనే ఉన్న పరిచయము నేపథ్యంలో ఇటీవల కొందరు కలిసినప్పుడు వారి దగ్గర ప్రకాష్ రెడ్డి పేరు ప్రస్తావన వచ్చిందని తెలిసిన వెంటనే వారి నివాసానికి వెళ్లి యోగ క్షేమాలు తెల్సుకొని నాటి రోజులు గుర్తు చేసుకున్నారు.

వారి వెంట సామల సత్తన్న , మల్లయ్య తదితరులు ఉన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం




**మమ్మద్ నగర్:** మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గిర్నీతండా గ్రామ పంచాయతీ ఉచిత పశు వైద్య శిబిరం — రైతుల నుంచి విశేష స్పందన.. మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని గిర్నీతండా గ్రామపంచాయతీలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినారు AMC, చేర్మెన్ చికోటి మనోజ్ కుమార్, మండల అధ్యక్షులు రవీందర్, మండల st అధ్యక్షులు సవాయి సింగ్, ఆకాష్, సర్పంచ్ రఫీ, మండల యువజన అధ్యక్షులు సంతోష్ రాథోడ్.... గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడం, పశువుల ఆరోగ్యాన్ని కాపాడడం ప్రధాన లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరానికి పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరై తమ పశువులకు వైద్య పరీక్షలు చేయించుకుని, ఉచితంగా మందులు పొందారు. పశువులకు వచ్చే వివిధ వ్యాధులపై పరీక్షలు నిర్వహించడంతో పాటు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు రైతులకు అవగాహన కల్పించారు.... ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీకి చెందిన మనోజ్ కుమార్, మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సవాయి సింగ్, గిర్నీతండా సర్పంచ్ మారోని బాయి, సింగితం సర్పంచ్ రఫీ, ఆకాష్, జగమాల్, యువ నాయకుడు రాజు, మహమ్మద్ నగర్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంతోష్ రాథోడ్, ఏఎంసీ డైరెక్టర్ కృష్ణ, బలరాం, కార్యదర్శి శ్రీకాంత్, సూపర్వైజర్ నాగరాజు, డాక్టర్ సయ్యద్ యూనీస్, గోపాల మిత్ర నందు, సిద్దు, రఘు మరియు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు పశుసంవర్ధకంపై మరింత శ్రద్ధ పెట్టాలని, పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.... ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు తరచుగా నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పశువుల సంరక్షణ మెరుగుపడుతుందని తెలిపారు.. . ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించారు....

## ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ లో సత్తా చాటిన సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు



**కరీంనగర్, మార్చి 31:** స్థానిక మంకమ్మతోటలోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ నందు రాష్ట్ర స్థాయిలో 6వ తరగతి చదువుతున్న ఎస్.ధనుష్ 3వ స్థానంలో, 8వ తరగతి చదువుతున్న వి. ఆప్తి 4వ స్థానంలో, 9వ తరగతి చదువుతున్న జి.సాత్విక 5వ స్థానంలో ఉత్తీర్ణత సాధించి బంగారు పతకము మరియు ప్రశంసా పత్రాన్ని గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, మారుతున్న సమాజంలో ప్రతి విద్యార్థి ఇలాంటి పోటీపరీక్షలను తట్టుకుంటూ గొప్ప విజయాలను సాధించాలని విద్యార్థులనుద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు ఇతర విద్యార్థులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

# మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం

- మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు తప్పవు
- మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దు.
- ప్రయాణికులను సురక్షిత గమ్యం చేర్చడం డ్రైవర్ బాధ్యత.
- కె నరసింహ ఐపిఎస్,ఎస్పి సూర్యాపేట జిల్లా.




**సూర్యాపేట, :** అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణం కొత్త బస్టాండ్ నుండి కుడకుడ వెళ్లి రోడ్డు నందు స్థానిక ప్రజలకు, ఆటో డ్రైవర్లకు,టాక్సీ డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రహదారి నియమాలు పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరాలని, డ్రైవర్ బాధ్యతగా ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చాలని అన్నారు. వాహనాలు నడుపుతున్న సమయంలో రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేస్తూ, కాలినడకన వెల్లు వారిని గమనిస్తూ ముందుకు సాగాలని సూచించారు.టాక్సీ,ఆటో డ్రైవర్లు చక్కని యూనిఫామ్ ధరించాలని, వాహనానికి సంబంధించి అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టి రవాణా చేయకూడదని తెలిపారు.డ్రైవర్ సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేయలేక ప్రమాదాల బారిన పడతారని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని జైలుకు పంపడం,వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు, ఏప్రిల్ 1వ తేదీ నుండి నిబంధనలు పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు.మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు పంపడం జరుగుతుందని తెలిపారు,వాహనం నడుపుతున్న వ్యక్తికి జైలు శిక్ష జరిమానాలు తప్పవని హెచ్చరించారు.సెల్ ఫోన్ నడుపుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు.డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టవద్దని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పకుండా ధరించాలని కోరారు. కార్లు పెద్ద వాహనాల్లో ప్రయాణం చేసే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం సురక్షితం, నిదానంగా వాహనాలను నడుపుతూ ప్రతి ఒక్కరు సురక్షితంగా గమ్యం చేరాలని సంతోషంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం,పట్టణ ఎస్ఐ లు ఏడుకొండలు,ఐలయ్య, స్థానిక పౌరులు ఆటో డ్రైవర్లు టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు నేలరాలిన మామిడి, వరి పంట



**జగిత్యాల, మార్చి 31:** జగిత్యాల జిల్లాలో అకాల వర్షం రైతులను తీవ్రంగా కలవరపెడుతోంది. ధర్మపురి నియోజకవర్గంలో అర్ధరాత్రి సమయంలో కురిసిన వర్షం పంటలకు నష్టం కలిగించింది. ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా అర్ధరాత్రి సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షం కురిసింది. ఈ వర్షానికి ఈదురు గాలులు కూడా తోడవడంతో మామిడి తోటల్లో భారీ నష్టం వాటిల్లిగా వరి పంట సైతం నేలకొరిగింది. చెట్లపై ఉన్న మామిడి పండ్లు నేలరాలిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తోటలను కౌలుకు తీసుకున్న రైతులు లక్షల్లో నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. అకాల వర్షం వల్ల పంట పూర్తిగా దెబ్బతిందని కౌలు తీసుకుని సాగు చేసిన మాకు పెద్ద నష్టం వచ్చింది. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మామిడి తోట రైతులు కోరుతున్నారు.

# ముజీబ్‌కు ఘన సన్మానం




**హైదరాబాద్ మార్చి 31 :** టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులుగా మారం జగదీశ్వర్ , ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ ఈఎన్టి యూనిట్ అధ్యక్షులు తూముకుంట రాజు, నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్ని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తూముకుంట రాజు మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్ గారు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఉద్యోగులందరికీ గర్వకారణమన్నారు. వారి నాయకత్వంలో టీఎన్జీవోస్ సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి మరోసారి బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు, సభ్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

**- ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్**



**గజ్వేల్, 31 మార్చి 2026 :** ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్, ప్రజ్ఞాపూర్, తూప్రాన్ బస్టాండ్ల ఆధునీకరణ, నిర్మాణాల కోసం నిధులను మంజూరు చేసిందని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేయకుండా తాత్సారం చేస్తోందని ఆరోపించారు. పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా అవసరాలను గుర్తించి, వెంటనే నిధులు విడుదల చేసి యుద్ధప్రతిపాదికన బస్టాండ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్పర్సన్ కళ్యాణ్ కర్ పద్మాబాయి నర్సింగ్ రావు, స్థానిక కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పాఠశాలలకు ఎంపికలు

- ఎస్.వెంకటేష్ DYSO నారాయణపేట జిల్లా





**నారాయణపేట, మార్చ్,31 :** మినీ స్టేడియం నారాయణపేట నందు జిల్లా యు వజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో గల క్రీడా పాఠశాలలో 4వ తరగతి నందు ప్రవేశం కొరకై జిల్లా స్థాయి ఎంపికలు మంగళవారం నిర్వహించడం జరిగినట్లు వెంకటేష్ తె లిపారు. ఈ ఎంపికలకు నారాయణపేట జిల్లాలోని వివిధ మండలాలకు సంబందించిన 74 మంది బాల బాలికలు పాల్గోనడం జరిగింది. ఈ జిల్లా స్థాయి నందు ఎంపిక అయిన బాల బాలికలకు తేది 30-04-2026 మరియు 01-05-2026 లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పో టీలకు హాకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్, హైద్రాబాద్‌కు పంపుతున్నట్లు తెలిపారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఎస్. వెంకటేశ్ మరియు పి.డిలు/పి.ఇ.టీ లు ఉన్నారు.

## స్కూల్ విద్యార్థినిపై పలుమార్లు లైంగిక దాడి..

## 14 ఏళ్లకే తల్లయిన బాలిక- కర్నూలులో దారుణం

కర్నూలులో 14 ఏళ్ల బాలికపై జరిగిన దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

కూలి పనులు చేసుకునే దంపతులు 9వ తరగతి చదువుతున్న తమ కుమార్తెను రోజూ ఆటోలో స్కూలుకు పంపేవారు.

అయితే, ఆ ఆటో డ్రైవర్ బోయ మహేంద్ర బాలికకు మాయమాటలు చెప్పి లోబర్చుకుని లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం అతని స్నేహితుడు, ట్రాక్టర్ డ్రైవర్ అయిన తెలుగు శివకుమార్ కూడా బాలికను బెదిరించి కోరిక తీర్చుకునేవాడు.

ఎవరికైనా చెబితే చంపేస్తామని నిందితులిద్దరూ భయపెట్టడంతో, ఆ బాలిక తన బాధను ఎవరికీ చెప్పుకోలేకపోయింది.

డాక్టర్లు చెప్పిన మాటలకు తల్లిదండ్రులు షాక్..

నిందితులు లైంగిక వేధింపులు కొనసాగడంతో ఆ బాలిక గర్భం దాల్చింది. మార్చి 28న ఆమె అనారోగ్యానికి గురికావడంతో కుమార్తెను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా.. డాక్టర్లు ఆమె గర్భవతి అని నిర్ధారించడంతో తల్లిదండ్రులు షాకయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఆ విద్యార్థిని మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయంపై సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. నిందితులు బాలిక కుటుంబ సభ్యులను బెదిరించినట్లుగా ఉన్న ఫోన్ రికార్డింగ్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం ఆ బాలిక తీవ్రమైన మానసిక వేదనలో ఉండటంతో సోమవారం రాత్రి వరకు కేసు నమోదు కాలేదు. బాధితురాలి తల్లిదండ్రులు పేదవారు కావడం, పైగా నిందితుల నుంచి ప్రాణహాని ఉందని భయపడుతుండటంతో అధికారులు బాలికను, శిశువును సురక్షితంగా ఉంచేందుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సంరక్షణలోకి తరలించాలని నిర్ణయించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పోలీస్ శాఖలో అందించిన సేవలు అభినందనీయం

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS
- శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి-ఎస్పీ.



**నారాయణపేట, మార్చ్,31 :** నారాయణపేట: దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో హెచ్ సీ (HC)గా విధులు నిర్వహి స్తున్న కె. బాలప్ప మంగళవారం పదవి విరమణ చేసిన సందర్భ ంగా జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి ఆయన పోలీస్ శాఖకు చేసిన విశిష్ట సేవలను కొనియా డారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరికీ పదవి విరమణ తప్పనిసరి ప్రక్రియ అని పేర్కొంటూ, పీసీ స్థాయి నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు 35 సంవత్సరాల పాటు అంకితభావంతో పోలీస్ శాఖకు సేవల ందించిన కె. బాలప్ప సేవలు అభినందనీయమని అన్నారు. ప్ర జల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సుఖస ంతోషాలతో జీవించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అలాగే పోలీస్ శాఖ నుండి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ స్టాఫ్ కు ఆదేశించారు. పదవి విరమణ అనంతరం ఏవైనా ఇ బ్బందులు ఎదురైతే పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని, అవసరమైతే నేరుగా తనను సంప్రదించవచ్చని ఎస్పీ భరోసా ఇ చ్చారు. కె. బాలప్ప 1992 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా పోలీస్ శా ఖలో చేరి, అంచలంచలుగా పీసీ, హెడ్ కానిస్టేబుల్ హోదాల్లో పదోన్నతీ పొంది, మొత్తం 10 పోలీస్ స్టేషన్లలో 35 స ంవత్సరాల పాటు ప్రజలకు సేవలందించి, దామరగిద్ద పోలీస్ స్టేషన్ నుండి పదవి విరమణ పొందారు. ఆయనకు భార్య మణె మ్మ 04 గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, ఆర్ఐ విజయ్ భాస్కర్, ఎస్సైలు రాజు, నరేష్, డీపీఓ సీనియర్ అసిస్టెంట్ అశోక్, అల్లుడు శివ, తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా ఇంటికి చేరడమే 'అ్రైవ్ - అలైవ్' లక్ష్యం

- ముఖ్యఅతిథిగా పాల్గొన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్
- కొడంగల్ లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన -ఎస్పీ
- "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా....



**కొడంగల్ మున్సిపల్, మార్చ్,31 :** "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 'అ్రైవ్ - అలైవ్' (ూతీతీఱజవ ూశ్రీఱజవ) మరియు డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించి, పలువురికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నేటి యువత దేశానికి వెన్నెముక అని, అటువంటి యువశక్తిని నిర్వీర్యం చేసేందుకు డ్రగ్స్ మాఫియా పన్నుతున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉ ండాలని హెచ్చరించారు. డ్రగ్స్ అనే మత్తు ఊబిలో చిక్కుకుని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల సరఫరా గురించి ఎలాంటి సమాచారం ఉన్నా భయం లేకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు. అనంతరం 'అ్రైవ్ - అలైవ్' కార్యక్రమ ఉద్దేశాన్ని వివరిస్తూ.. ప్రతి రోజూ ఉపాధి కోసం బయటకు వెళ్లే వ్యక్తులు తిరిగి క్షేమంగా తమ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవడమే ఈ ప్రాజెక్ట ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు, డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తు.చ తప్పకుండా పాటించాలని, రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు చూపు స్పష్టంగా ఉండటం అత్యంత కీలకమని, అందుకే డ్రైవర్ల కోసం ఈ ఉ చిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి డ్రైవర్ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై జి. వి. సత్యనారాయణ, ఎంవీఐ వసంత్, కొడంగల్ మున్సిపల్ వైస్ చైర్మన్, స్థానిక కౌన్సెలర్లు, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో యువత, వాహనదారులు పాల్గొన్నారు.

# సమగ్ర అవగాహన ద్వారా మాత్రమే ప్రకృతి విపత్తులు సంభవిస్తే ప్రజలు తమను తాము కాపాడుకోగలరు.


- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాల పల్లి మార్చి31 :** మంగళవారం గణ పురం మండలంలోని గన్పూర్ రిజర్వాయర్ లో ఎన్‌డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో వరదలు, నీట మునిగితే ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై నిర్వహించిన డెమో కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వరదలు వంటి విపత్తులు, ప్రజలు ఏదేని ప్రమాదం వల్ల నీటిలో మునగడం చిక్కుకుపోవడం వంటి ప్రమాదాల నుంచి ఎలా కాపాడుకోవాలో డెమో ప్రదర్శించారు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విపత్తులు వంటి విపత్కర సమయాల్లో ఎలా రక్షించుకోవాలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్న ఉ ద్దేశ్యంతో డెమో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అవగాహన కలిగి ఉండటం ద్వారా మాత్రమే మనతో. పాటు ఇతరుల ప్రాణాలను కాపాడొచ్చునని తెలిపారు. వరదల సమయంలో రక్షణ చర్యలను బలోపేతం చేయడానికి స్విమ్మింగ్ క్లబ్బులు ఏర్పాటు చేసి విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయి ంచామని తెలిపారు. గతంలో మోరంచపల్లి వాగు ప్రవాహం కారణంగా ప్రజలు, పశువులు ప్రాణాలు కోల్పోయిన ఘటనను గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలో ఈ డెమో ద్వారా ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సమగ్ర అవగాహన కల్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌డీఆ ర్ఎఫ్ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎన్‌డీఆర్ఎఫ్ కమాండెంట్ దామోదర సింగ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ భాస్కర్, సర్పంచ్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు 'మహాలక్ష్మి' పథకం భరోసా

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ మార్చి31 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన 'మహాలక్ష్మి' పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి, సాధికారతకు పెద్దపీట వేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలలో భాగంగా మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ఒక విప్లవాత్మక నిర్ణయమని కొని యాడారు. ఈ పథకం ప్రారంభం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇప్పట వరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణిం చారని, తద్వారా వారు సుమారు 10,000 కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్నారని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఈ పథకం కింద సుమారు 2.55 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగిం చుకున్నరని, ఛార్జీల రూపంలో ఆదిలాబాద్ డిపో 106 కోట్లు, ఉట్నూరు డిపో 28 కోట్ల రూపాయలకు పైగా ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, త్వరలోనే ప్రతి ఎస్.హెచ్.జి మహిళకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని ప్రకటించారు. క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహి స్తామని, పి.హెచ్.సి కేంద్రాల ద్వారా ఈ పైలట్ ప్రాజెక్టును మొదలుపెడతామని తెలిపారు. అలాగే, మహిళలు బస్సుల్లో ప్రయాణించడమే కాకుండా, స్వయంగా బస్సులను నడిపేలా జిల్లా సమాఖ్యకు ఆర్టీసీ బస్సులను కేటాయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వెల్లడించారు. పథకం ద్వారా ఆదా అయిన సొమ్మును మహిళలు తమ కుటుంబ అవసరాలకు, పిల్లల చదువులకు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మహిళ, ట్రాన్స్ జెండర్ ప్రయాణికులను, ఉ ద్యోగులను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మెప్మా పిడి రాజు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎంలు శ్రీహర్ష, రామయ్య, డిఎం ప్రతిమ, పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్టీసీ, ఇతర శాఖల మహిళ ఉద్యోగులు, మహిళా ప్రయాణికులు, ట్రాన్స్ జెండర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా గాయత్రి డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఫేర్ వెల్ డే సంబరాలు





**పెద్దపల్లి, మార్చి 31:** పెద్దపల్లి రెడ్డి ఫంక్షన్ హాల్ లో గాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ ఈ కార్యకమానికి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి సోషల్ మీడియాకు ప్రభావితం కావద్దని తెలియజేశారు. విద్యార్థులు తమలోని నైపుణ్యాలను గుర్తించి రాణించాలని తెలియజేశారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని, మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న వాలంటీర్సకు పెద్దపల్లి ఏ సి పి గజ్జి కృష్ణ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉత్తేజపరిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**మంథని, మార్చి 31:** మంథని నియోజకవర్గనికి చెందిన చంద్రుపట్ల సునీల్ రెడ్డి బీజేపీ రాష్ట్ర పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మరోసారి నియామకం అయ్యారు. తన పై నమ్మకం తో రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన బాధ్యత కి అన్ని విధాలుగా కట్టుబడి ఉంటానని, తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు సునీల్ రెడ్డి వెల్లడించారు. కార్యకర్తలలో మరింత నూతన ఉత్సాహం కలిగిందని, రానున్న రోజుల్లో బీజేపీ పార్టీని మంథని నియోజకవర్గం లో మరింత బలోపేతం చేస్తానని సునీల్ రెడ్డి అన్నారు.

# పెద్దపల్లి పట్టణంలో వరుస దొంగతనాలు ..

## స్థానికుల ఆందోళన..





**పెద్దపల్లి, మార్చి 31:** పెద్దపల్లి పట్టణంలో ఒకే రోజు రెండు బైక్ దొంగతనాలు, మరోవైపు చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. పెద్దపల్లి పట్టణంలో భద్రతా లోపాలు బయటపడుతున్నాయి. ఒకే రోజులో రెండు బైక్‌లు చోరీకి గురయ్యాయి. అందులో ఒకటి కానిస్టేబుల్ మోసిన్‌కు చెందిన బైక్ కావడం గమనార్హం. మరో బైక్ ఫైర్ స్టేషన్ సమీపంలో దొంగతనానికి గురైంది. ఇదే సమయంలో పెద్దపల్లి మున్సిపల్ బంధంపల్లి 1వ వార్డులో చైన్ స్నాచింగ్.. 3వ వార్డు ఐటిఐ కాలనిలో చైన్ స్నాచింగ్ కు యత్నం..., పల్సర్ బైక్ పై వచ్చి ఇంటి ముందు వాకింగ్ చేస్తున్న 70 ఏళ్ల వృద్ధురాలు మెడలో నుంచి మూడు తులాల గొలుసును ఎత్తికెళ్ళిన గుర్తు తెలియని దుండగులు. పోలీసులకు పిర్యాదు చేసిన బాధితురాలు లక్ష్మి నర్సింహా. స్థానికులు పట్టణంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి... పోలీస్ పహారా పెంచాలి” అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు.

# కేజీబీవీల్లో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్.. జీసీడీఓ కవిత



**పెద్దపల్లి, మార్చి 31:** పెద్దపల్లి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (KGBVs) చదువుతున్న విద్యార్థినులను జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేసే దిశగా ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (GCDO) కవిత ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. గ్రామీణ ప్రాంత బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ప్రత్యేక కోచింగ్ ప్రారంభిస్తున్నామని, కేజీబీవీ జూలపల్లి లో, వైద్య రంగంలో రాణించాలనుకునే విద్యార్థినుల కోసం NEET (నీట్) కోచింగ్ ,కేజీబీవీ రామగుండం లో ఇంజనీరింగ్ రంగం పై ఆసక్తి ఉన్న వారి కోసం JEE (జేఈఈ) కోచింగ్ , కేజీబీవీ సుల్తానాబాద్ లో ,న్యాయ రంగంలో స్థిరపడాలనుకునే విద్యార్థినుల కోసం CLAT (క్లాట్) కోచింగ్ ,నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో, పక్కా ప్రణాళికతో కూడిన బోధన అందిస్తున్నామని , విద్యార్థినులకు అవసరమైన స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడంతో పాటు, వారిలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు క్రమం తప్పకుండా మాక్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల బాలికలకు పట్టణ విద్యార్థులతో సమానంగా అవకాశాలు కల్పించి, మెడికల్, ఇంజనీరింగ్, లా వంటి ప్రతిష్టాత్మక రంగాలలో వారు ప్రవేశాలు పొందేలా చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని జీసీడీఓ కవిత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# చికెన్ వ్యాపారుల పై కంపెనీల దౌర్జన్యం..

**రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపుకు కరీంనగర్‌లో సంపూర్ణ మద్దతు**

**సహస్ర గళం, కరీంనగర్, మార్చి 31:** తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఇచ్చిన బంద్ పిలుపుకు కరీంనగర్ జిల్లా చికెన్ సెంటర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కంపెనీలు మార్జిన్ ఇవ్వకుండా వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయనే ఆరోపణలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. బుధవారం జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు ఎండి నవాబ్ మాట్లాడుతూ, “మార్టిన్ (మార్జిన్) ఇవ్వని కొన్ని కంపెనీలు తమ దౌర్జన్యాన్ని కొనసాగిస్తూ చిన్న వ్యాపారులను నష్టాల్లోకి నెడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో లాభాలు రావడం దూరంగా ఉండగా, వ్యాపారం కొనసాగించడమే కష్టంగా మారింది” అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయానికి నిరసనగా ఏప్రిల్ 1, 2026 నుండి చికెన్ సరఫరా వ్యవస్థలో మార్పులు చేపడుతూ, కంపెనీలు విధించిన తక్కువ మార్జిన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర శాఖ బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు. వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, సరైన మార్జిన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.చికెన్ వ్యాపారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని సంఘం నాయకులు స్పష్టం చేశారు. త్వరలో కార్యాచరణ చేపట్టి కరీంనగర్ లో చికెన్ షాపులు బంద్ పై నిర్ణయం తీసుకుంటమన్నారు. ఈ సమావేశంలో ఎస్.వి. రాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.డి. యునస్, బాలాజీ, జాయింట్ సెక్రటరీ రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ లో సత్తా చాటిన సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు



**కరీంనగర్, మార్చి 31:** స్థానిక మంకమ్మతోటలోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ నందు రాష్ట్ర స్థాయిలో 6వ తరగతి చదువుతున్న ఎస్.ధనుష్ 3వ స్థానంలో, 8వ తరగతి చదువుతున్న వి. ఆప్తి 4వ స్థానంలో, 9వ తరగతి చదువుతున్న జి.సాత్విక 5వ స్థానంలో ఉత్తీర్ణత సాధించి బంగారు పతకము మరియు ప్రశంసా పత్రాన్ని గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, మారుతున్న సమాజంలో ప్రతి విద్యార్థి ఇలాంటి పోటీపరీక్షలను తట్టుకుంటూ గొప్ప విజయాలను సాధించాలని విద్యార్థులనుద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు ఇతర విద్యార్థులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

# మంత్రి చొరవతో నిలిచిపోయిన ప్రాజెక్టులకు నూతన జీవం

- మంత్రి అడ్లూరి చొరవతో విడుదలైన సబ్సిడీ నిధులు..
- సీఎంస్టీఈఐ పథకానికి నిధులు విడుదల చేసిన సర్కార్..
- మంత్రి అడ్లూరిని సన్మానించిన CMSTEI లబ్ధిదారులు..



**హైదరాబాద్, మార్చి 31:** గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న CMSTEI (Chief Minister Scheduled Tribes Entrepreneurship and Innovation) పథకం కింద నిలిచిపోయిన ప్రాజెక్టులకు ఊపిరి పోసింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. దాదాపు రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలను విడుదల చేయడంతో లబ్ధిదారుల జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.. యువ పరిశ్రమకు వేత్తల ప్రాజెక్టులు పట్టాలు ఎక్కనున్నాయి.. వివరాల్లోకి వెళ్ళితే సీఎంస్టీఈఐ పథకం పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా 200 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారు. అందులో 18 మంది లబ్ధిదారులకు తుది ప్రొసీడింగ్స్ అందజేశారు. ప్రాజెక్టుల గ్రౌండింగ్ కు అవసరమైన సబ్సిడీ విడుదలలో ఆలస్యం కారణంగా లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన రూ. 50 కోట్లలో భాగంగా ఒక త్రైమాసికానికి సంబంధించిన రూ.12.30 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. రూ. 8.16 కోట్లు 18 మంది లబ్ధిదారులకు సబ్సిడీగా అందజేశారు. ఈ పథకంలో ప్రాజెక్ట్ ఆర్థిక నిర్మాణం వ్యయంలో 35 శాతం సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తుండ గా, 55 శాతం బ్యాంకు రుణం, 10 శాతం లబ్ధిదారుడి వాటాతో చెల్లించాలి. సబ్సిడీ విడుదలతో నిలిచిపోయిన ప్రాజెక్టులు ముందుకు సాగి ఎంపికైన యువతతో పాటు మరి కొంత మందికి ఉపాధి మార్గాలు కలిగే అవకాశాలు ఉన్నాయి. ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న నిధులు విడుదల కావడంతో లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకోవడంతో సమస్య పరిష్కారం అయ్యిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా లబ్ధిదారులు మంగళవారం సచివాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని కలిపి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.

**గిరిజన యువత ఉపాధికి చర్యలు.. మంత్రి అడ్లూరి..**

ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. గిరిజన యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు ఇది ఒక కీలక అడుగని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి గారి ఆలోచనతో రానున్న రోజుల్లో గిరిజనుల ఆర్థిక అభివృద్ధి సాధించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని అవసరమైన నిధులు విడుదల చేస్తుందని అన్నారు.

**సర్కార్ చొరవ మరువలేము..**

ఇందులో భాగంగా యువ పారిశ్రామికవేత్త తేజావత్ ప్రవీణ్ కుమార్ తన అనుభవాన్ని వెల్లడిస్తూ, “One Stop Solution to Farmers” పేరుతో వ్యవసాయ ఆధారిత వ్యాపారాన్ని స్థాపించాలనే సంకల్పంతో ముందుకొచ్చినప్పటికీ, రెండున్నర సంవత్సరాలుగా నిధులు లేక లభించక ప్రాజెక్టు నిలిచిపోయిందన్నారు. తాజాగా ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేయడంతో తమ ప్రాజెక్టుకు ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి సమస్యను తీసుకువెళ్ళిన వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి గారితో పాటు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించడంలో కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. సహకారం తమలాంటి యువ పారిశ్రామికవేత్తలకు ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో TRICOR చైర్మన్ బెల్లయ్య నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ సంతోష్,GM శంకర్ రావు , స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీ ప్రసాద్, DGM రవి కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులకు నేలరాలిన మామిడి, వరి పంట



**జగిత్యాల, మార్చి 31:** జగిత్యాల జిల్లాలో అకాల వర్షం రైతులను తీవ్రంగా కలవరపెడుతోంది. ధర్మపురి నియోజకవర్గంలో అర్ధరాత్రి సమయంలో కురిసిన వర్షం పంటలకు నష్టం కలిగించింది. ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా అర్ధరాత్రి సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షం కురిసింది. ఈ వర్షానికి ఈదురు గాలులు కూడా తోడవడంతో మామిడి తోటల్లో భారీ నష్టం వాటిల్లిగా వరి పంట సైతం నేలకొరిగింది. చెట్లపై ఉన్న మామిడి పండ్లు నేలరాలిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తోటలను కౌలుకు తీసుకున్న రైతులు లక్షల్లో నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. అకాల వర్షం వల్ల పంట పూర్తిగా దెబ్బతిందని కౌలు తీసుకుని సాగు చేసిన మాకు పెద్ద నష్టం వచ్చింది. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మామిడి తోట రైతులు కోరుతున్నారు.




# పారా ఆర్చర్ ఆఫ్ ది ఇయర్‌గా శీతల్

**ఢిల్లీ :** భారత యువ పారా ఆర్చర్ శీతల్ దేవీకి అరుదైన గుర్తింపు దక్కింది. 19 ఏండ్ల ఈ జమ్మూకశ్మీర్ అమ్మాయి 2025 సంవత్సరానికి గాను 'పారా ఆర్చర్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికైనట్టు వరల్డ్ ఆర్చరీ ప్రకటించింది. నిరుడు గ్వాంగ్జూలో జరిగిన వరల్డ్ పారా ఆర్చరీ చాంపియన్‌సిప్‌లో స్వర్ణం గెలిచిన మొదటి మహిళా ఆర్మ్‌లెస్ (చేతుల్లేని) ఆర్చర్‌గా రికార్డులకెక్కిన ఆమె నిలకడగా రాణిస్తుండటంతో వరల్డ్ ఆర్చరీ శీతల్‌కు ఈ అవార్డును ప్రకటించింది. వరల్డ్ చాంపియన్‌లో స్వర్ణమే గాక శీతల్.. పారిస్ పారాలింపిక్స్‌లో మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్యం, వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లోనే మహిళల టీమ్ సిల్వర్, మిక్స్‌డ్ టీమ్ కాంస్యంతో సత్తాచాటింది. ఇక 'ఆర్చర్ ఆఫ్ ది ఇయర్'గా టర్కీకి చెందిన ఎమిర్కన్ హేనీ ఎంపికైంది.



# ప్రీతి, దీపక్ శుభారంభం

**ఢిల్లీ :** సోమవారం నుంచి మంగోలియాలో ప్రారంభమైన ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో భారత బాక్సర్లు శుభారంభం చేశారు. యువ బాక్సర్ ప్రీతి పవార్‌తో పాటు దీపక్ తొలి రౌండ్ బౌట్‌లో తమ ప్రత్యర్థులను చిత్తుచేసి విజయాలతో రెండో రౌండ్‌కు ముందంజవేశారు. మహిళల 54 కిలోల విభాగంలో ప్రీతి.. 5-0తో కజకిస్థాన్ బాక్సర్ ఎలీనా బజరొవను చిత్తుచేసి ఏకపక్ష విజయం సాధించింది. పురుషుల 70 కిలోల విభాగంలో దీపక్.. 3-2తో ఖవస్బెక్ అసదుల్లెవ్ (ఉజ్బెకిస్థాన్)ను ఓడించాడు.




# పంజాబ్ పంజా.. టైటాన్స్ విలవిల!




## అరంగేట్రంలోనే అదరగొట్టిన కూపర్..

### ఆఖరి వరకు ఉత్కంఠ.. మూడు వికెట్ల తేడాతో గెలుపు..


**పంజాబ్, మార్చి 31:** మొదటి వికెట్ త్వరగా పడింది.. ఆ తర్వాత కాసేపటికే కీలక బ్యాటర్లు పెవిలియన్ చేరారు. లక్ష్యం కష్టంగా మారి ఓటమి తప్పదనుకున్నారంతా! కానీ ఆ అరంగేట్ర కుర్రాడికి మాత్రం అదొక్కటే ఇష్టం లేదు. గుజరాత్ బౌలర్ల పాలిట సింహస్వప్నంలా మారి.. ఒంటరి పోరాటంతో పంజాబ్ కింగ్స్ కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. మంగళవారం రాత్రి ముల్లన్‌పూర్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత పోరులో గుజరాత్ టైటాన్స్ పై పంజాబ్ కింగ్స్ జట్టు మూడు వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది.

### రాణించిన గిల్.. బట్లర్..

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత ఇరవై ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (39).. జోస్ బట్లర్ (39 నాటౌట్) రాణించారు. గ్లెన్ ఫిలిప్స్ (25) కాసేపు మెరుపులు మెరిపించాడు. పంజాబ్ బౌలర్లలో విజయ్ కుమార్ వైశాఖ్ తన అద్భుత బౌలింగ్ తో మూడు వికెట్లు తీసి గుజరాత్ ను గట్టి దెబ్బకొట్టాడు. యజువేంద్ర చాహల్ రెండు వికెట్లు పడగొట్టగా.. మార్కో జాన్సెన్ కు ఒక వికెట్ దక్కింది.

### కూపర్ శివతాండవం.. ప్రసిద్ధ్ బౌలింగ్ మాయ

163 పరుగుల లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య కేవలం ఏడు పరుగులకే వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన ప్రభ్‌సిమ్రన్ సింగ్ (37).. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (18) స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. అయితే గుజరాత్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ వరుస వికెట్లతో పంజాబ్ ను వణికించాడు. నేహల్ వధేరా (3).. శశాంక్ సింగ్ (4).. స్టొయినిస్ (0) తీవ్రంగా నిరాశపరిచారు.సరిగ్గా అప్పుడే క్రీజులో పాతుకుపోయిన కూపర్ కొన్నోలీ గుజరాత్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అరంగేట్ర మ్యాచ్‌లోనే ఆకాశమే హద్దుగా చెలరేగి కేవలం 44 బంతుల్లోనే ఐదు ఫోర్లు.. ఐదు భారీ సిక్సర్లతో 72 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. జాన్సెన్ తొమ్మిది పరుగులు చేసి అవుట్ కాగా.. చివర్లో జేవియర్ బార్ట్‌లెట్ కేవలం ఐదు బంతుల్లోనే పదకొండు పరుగులు చేసి అతనికి అండగా నిలిచాడు. దీంతో మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే పంజాబ్ కింగ్స్ ఏడు వికెట్లు కోల్పోయి 165 పరుగులు సాధించి లక్ష్యాన్ని చేరుకుంది. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు వికెట్లు తీయగా.. రషీద్ ఖాన్.. వాషింగ్టన్ సుందర్.. అశోక్ శర్మ.. కగిసో రబడ తలా ఒక వికెట్ పడగొట్టారు. మహ్మద్ సిరాజ్ రెండు ఓవర్లలో పదిహేను పరుగులు ఇచ్చి వికెట్లేమీ తీయలేకపోయాడు.









# అయ్యో పాపం..

### ఐపీఎల్ చరిత్రలో అత్యంత నిలకడైన ఆటగాడు సంజు శాంసన్

### సంజు ఖాతాలో చెత్త రికార్డు.. సంజుకు సీఎస్‌కే కలిసి రాలేదా?

**ఢిల్లీ :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో అత్యంత నిలకడైన ఆటగాడిగా పేరు తెచ్చుకున్న టీమిండియా కీపర్ సంజు శాంసన్.. ఐపీఎల్ 2026 వేలానికి ముందు ట్రేడ్ డీల్ ద్వారా రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) నుంచి చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)లోకి చేరాడు. అయితే కొత్త జట్టు సీఎస్‌కేతో ఆరంభం అతడికి కలిసి రాలేదు. తన మాజీ జట్టు రాయల్స్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో సంజు కేవలం 6 పరుగులకే పెవిలియన్ చేరారు. ఆర్ఆర్ బౌలర్ నాంద్రే బర్గర్ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్ చివరి బంతికి క్లీన్ బౌల్డ్ అయి అభిమానులను నిరాశకు గురిచేశాడు. దాంతో సంజు ఓ చెత్త రికార్డును ఖాతాలో వేసున్నాడు.

2020 నుంచి 2025 వరకు ప్రతి ఐపీఎల్ సీజన్ తొలి మ్యాచ్‌లలో సంజు శాంసన్ అద్భుతంగా ఆడాడు. ప్రతి మ్యాచ్‌లో అర్ధ శతకం లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తూ ఒక అరుదైన రికార్డును కొనసాగించాడు. కానీ ఐపీఎల్ 2026 మొదటి మ్యాచ్‌లో 6 పరుగులకే అవుట్ అవ్వడంతో ఆ రికార్డుకు తెరపడింది. 2020లో సీఎస్‌కేపై 74 పరుగులు, 2021లో పంజాబ్ కింగ్స్‌పై 119 పరుగులు, 2022లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 55 పరుగులు, 2023లో మరోసారి సన్‌రైజర్స్‌పై 55 పరుగులు, 2024లో లక్నో సూపర్ జెయింట్స్‌పై 82 నాటౌట్, 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 66 పరుగులు చేశాడు.

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు సంజును రూ.18 కోట్ల భారీ మొత్తానికి సీఎస్‌కే కొనుగోలు చేసింది. యెల్లో జెర్సీలో అతడు ఎలా ఆడతాడో అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. అంతేకాదు 2026 టీ20 వరల్డ్ కప్‌లో




అద్భుత ప్రదర్శన చేసిన సంజుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కానీ తొలి మ్యాచ్‌లోనే తక్కువ స్కోర్ చేయడంతో అభిమానులు నిరాశ చెందారు. తొలి మ్యాచ్‌లోనే సంజు విఫలం కావడంతో సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలయ్యాయి. 'సంజుకు చెన్నై సూపర్ కింగ్స్ జెర్సీ కలిసి రాలేదా?' అని కొందరు, 'రాజస్థాన్ రాయల్స్‌లోనే సంజు బాగుండేవాడు' అని మరికొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే తిరిగి ఫామ్‌లోకి వచ్చి భారీ ఇన్నింగ్స్ ఆడతాడని చెన్నై అభిమానులు ఆశిస్తున్నారు. సంజుకు ఐపీఎల్‌లో మంచి రికార్డు ఉంది. ఇప్పటివరకు 177 మ్యాచ్‌ల్లో 4704 పరుగులు చేశాడు.

# వరుస సినిమాలతో ప్రభాస్ బిజీ

ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బ్జడెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివేశాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. మూడు సినిమాలు ఒకేసారి చేయడం వల్ల ప్రభాస్ షెడ్యూల్ మరింత బిజీగా మారనుంది. రాత్రింబవళ్లు షూటింగ్‌లతో గడపాల్సి వస్తోంది. ప్రతి సినిమాలో వేర్వేరు లుక్స్, బాడీ లాంగ్వేజ్ అవసరం కావడంతో పాత్రల మధ్య తేడాను కచ్చితంగా చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రభాస్ పనితీరు ఆయన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. గతంలో కూడా 'సలార్', 'కల్కి 2898', 'ఆదిపురుష్' వంటి సినిమాలను ఒకేసారి బ్యాలెన్స్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. అయితే ఇప్పుడు పరిస్థితులు మరింత కఠినంగా ఉండటంతో ఆయనపై ఒత్తిడి కూడా పెరిగింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఉన్న చాలా మంది స్టార్ హీరోలు ఒకేసారి ఒక్క ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారిస్తుంటే, ప్రభాస్ మాత్రం తన పని వేగంతో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.







## కథనార్‌తో మళ్లీ బలమైన పాత్రలో అనుష్క


### ట్రైలర్ విడుదల చేసిన చిత్రబృందం




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. 'కథనార్'తో అనుష్క మళ్లీ బలంగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## రామాయణ టీజర్ 2న విడుదల

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. దాదాపు రూ.3000 కోట్ల బ్జడెట్‌తో రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ సినిమా టీజర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ క్లియరెన్స్ ఇచ్చింది. ఈ చిత్రం నుంచి 'రామ' పేరుతో రాబోతున్న ఈ టీజర్ విడుదలకు ముందు సెన్సార్ బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఏప్రిల్ 2న టీజర్ విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. దీనితో పాటు ఈ టీజర్ నిడివికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడయ్యాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, 'రామ' టీజర్ రన్‌టైమ్ 2 నిమిషాల 38 సెకన్లుగా ఉంది. ఈ టీజర్‌కు సెన్సార్ బోర్డు యూనివర్సల్ రేటింగ్ ఇచ్చింది, దీంతో ఈ టీజర్‌ను అన్ని వయసుల వారు థియేటర్‌లలో వీక్షించవచ్చు. ఇప్పటివరకు చిత్రబృందం కేవలం టైటిల్ వీడియోతో పాటు 3 నిమిషాల 3 సెకన్ల నిడివి గల 'రామాయణ: ది ఇంట్రడక్షన్' అనే క్లిప్‌ను మాత్రమే పంచుకుంది. భారీ వీఎఫ్‌ఎక్స్ హంగులతో కూడిన ఆ వీడియోలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా కన్నడ స్టార్ యష్ లుక్‌లకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లను చూపించారు.అయితే ఇప్పుడు రాబోతున్న టీజర్ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ దృశ్యకావ్యం 2026 నవంబర్‌లో దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



## విమర్శలను పట్టించుకోవడం మానేశా

### నిర్మాత కొణిదెల నిహారిక

తాను ఏం చేసినా కొందరు విమర్శిస్తూనే ఉన్నారని, అందుకే అలాంటివారిని పట్టించుకోవడం మానేసినట్లు నిర్మాత నిహారిక చెప్పారు. ఆమె సొంత బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'రాకాస' సమ్మెత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మానస శర్మ దర్శకురాలు. ఈ మూవీ ఏప్రిల్ 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా టీమ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. అందులో నిహారిక మాట్లాడుతూ.. నిర్మాతగా కెరీర్ ప్రారంభించగానే ఎన్నో విమర్శలు ఎదురయ్యాయని అన్నారు. కమిటీ కుర్రోళ్లుతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశాను. అప్పుడు చాలామంది కామెంట్స్ చేశారు. ఎందుకు చేస్తున్నావు ఇదంతా.. తెలిసిన వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అన్నారు. ఇప్పుడు 'రాకాస' చేస్తుంటే 'కమిటీ కుర్రోళ్లు' లాంటి కథలు చేయచ్చు కదా.. ఇలాంటి వీఎఫ్‌ఎక్స్‌లు ఎందుకు అన్నారు. చిన్నచిన్న వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అని మరికొందరు అన్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటాను. నిర్మాతగా ప్రతి సినిమా నుంచి నేర్చుకుంటూనే ఉన్నాను. కొణిదెల కుటుంబం నాకు ఎంత ముఖ్యమో నా బ్యానర్ పింక్ ఎలిఫెంట్ ఫ్యామిలీ కూడా అంతే ముఖ్యం అని నిహారిక అన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY **MOHAMMED IMRAN,** PRINTED AT RIMSHA PRINTERS & WEB OFFSET PRINTING PRESS, Alugunur (V), Timmapur(M),DIST. KARIMNAGAR. TELANGANA.
PUBLISHED FROM H.NO. 10-2-324/B, VIDHYANAGAR, KARIMNAGAR - 505001. **EDITOR : MOHAMMED IMRAN**, RNI. NO. **TELTEL/2006/16536**